THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO.

పాతస్నేహగుళికలు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

311527

Regd. No. M. 1118 సంపుటం 37, సంచిక నెం. 113 వికృతి సం॥ నిజాషాఢ శు॥ నవమి శనివారం 22-7-1950 విడిపత్రిక వెల 1 అణా.

కాశ్మీర్‌సమస్య పైఢిల్లీలో డిక్సన్, నెహ్రూ, లియాకతాలీలసమావేశం



భారతప్రధాని పండిత నెహ్రూగారితో కాశ్మీర్ సమస్య విషయమైచర్చలు జరపడానికని వచ్చిన పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌గారికి ఢిల్లీ-పాలం విమానాశ్రయంవద్ద పండిత నెహ్రూ, పాకిస్థాన్ హైకమిషనరు మహమ్మదు ఇస్మయిల్ ప్రభృతుల ఘనస్వాగతం.

ప్రభుత్వ భవనంలో ఇప్పటికి ఆరు గంటల సేపు చర్చ

పర్యవసానం ఇంతలో తేలలేదనీ, కరాచీలో మరొక సమావేశం జరగవచ్చుననీ అభిజ్ఞవర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, జులై 21: భారతప్రధాని నెహ్రూ, పాకిస్థాన్‌ప్రధాని లియాకతాలీఖాన్, సమితి మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ వీరు ముగ్గురు కాశ్మీర్ సమస్యపై తిరిగి నేటి ఉదయం ప్రభుత్వభవనంలో సమావేశమైనారు. మూడు గంటలసేపు చర్చజరిపారు. మళ్ళీ ఈ సాయంత్రమే సమావేశ మవుతున్నారు.

భారతప్రధాని పండిట్ జవహరిలాల్ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ ఆలీఖాన్, కాశ్మీర్ మధ్యవర్తి సర్. ఓవెన్‌డిక్సన్ గారలు నిన్న సాయంకాలం 4 గంటలకు ప్రభుత్వ భవనంలో సమావేశమై రెండున్నర గంటలసేపు కాశ్మీర్ సమస్యపై చర్చ జరిపారు.

ఈ చర్చ నేడు ఉదయంగూడా కొనసాగింది. ఈ చర్చల ధోరణి ఎలా ఉన్నదీ తెలియడంలేదు. పర్యవసానం యింతలో తేలక పోవచ్చునని బహుశః వీరు ముప్వురు తిరిగి కరాచీలో సమావేశం కావచ్చునని యిక్కడ అనుకొంటున్నారు.

నిన్నటి సమావేశంలో భారతప్రధాని నెహ్రూగారి, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్‌గారలు కాశ్మీర్ సమస్యపై తొలి చర్చలు ప్రారంభించి, తమ అభిప్రాయాలను పరస్పరంవ్యక్తీకరించు కొన్నారని యు. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

కాశ్మీర్‌లో, ఉభయపక్షాల సేనల ఉపసంహార సమస్యను చర్చించుటకు మొదట్లో, యీ త్రైపక్ష ప్రతినిధుల సమావేశం ఉద్దేశింప బడింది. కాని యిప్పుడే సమావేశంలో, యావత్తు కాశ్మీర్ సమస్య చర్చకు రావచ్చునని తెలుస్తున్నది. ఢిల్లీలో ఏ చర్చలు ఎన్నాళ్ళు జరుగుతివో తెలియదు. కాని యిప్పటి కార్యక్రమం ప్రకారం లియాఖతాలీ ఆదివారంనాడు కరాచీకివెళ్ళవలసి ఉన్నది.

శేష పేజీ చూడుడు

కొరియా యుద్ధం ఇంకా విస్తరిస్తే; జనరల్ ఐసెన్‌హోవర్ సంసిద్ధత

కాలిఫోర్నియా, జులై 20: ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో యూరప్‌లో మిత్రరాజ్య సైన్యాలకు సర్వసేనానిగా వ్యవహరించిన జనరల్ ఐసెన్‌హోవర్ ఈ వేళ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, కొరియా యుద్ధం ఇతరప్రాంతాలకు వ్యాపిస్తే, మిలిటరీలో తానుకూడాపాల్గొనటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

"అయితే ప్రస్తుతం వృద్ధసేనానాయకులకన్న తుపాకి చేతబట్టి స్వయంగా పోరాడగల యువక సైనికులు ఎక్కువగా కావాలి."

జనరల్ ఐసెన్‌హోవర్ ఇపుడు కొలంబియా విశ్వవిద్యాలయానికి అధ్యక్షుడుగా పని చేస్తున్నాడు. మరోచోట ఎక్కడా అసలు యుద్ధాన్ని ప్రారంభించటానికి పథకం వేసుకొని ఈ లోపుగా ప్రపంచ దృష్టిని మరల్చి ఉంచడానికే రష్యా కొరియాలో యుద్ధం లేపెట్టిందన్న సిద్ధాంతం తనకు నమ్మదగిందిగా కన్పించటం లేదని ఆయన అన్నాడు. యుద్ధానికి అమెరికా ఏమాత్రం సంసిద్ధమై ఉంది? అమెరికా బలం ఏపాటిదీ పరీక్షించి చూడడానికి రష్యా కొరియాలో యుద్ధం ప్రారంభించిందని తానుఊహిస్తున్నానని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టు పార్టీ పంథా మార్పుపై భారత ప్రభుత్వ పరిశీలన

ఢిల్లీ వైఖరి ఇంతలో మారదని సూచన

న్యూఢిల్లీ జులై 20:

భారత కమ్యూనిస్టుపార్టీ పంథామార్పు విషయమై నిన్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగేగారు గావించి యుండిన ప్రకటన అంతరార్థములను భారతప్రభుత్వ హోంశాఖవారు పరిశీలించుచున్నట్లు తెలియుచున్నది. పార్టీయెడల ప్రభుత్వవైఖరి ఇప్పటిలో మారు అవకాశము లేదని చెప్పుచున్నారు.

కొత్త విధానమువల్ల యెట్టి ఫలితములు కలుగుతివో చూచినమీదట ప్రభుత్వమువారు తగినచర్య గైకొనగోరెదరని చెప్పుచున్నారు. ప్రస్తుత సమయమున 'ఏ' తరగతి రాష్ట్రములలో 2,500 కమ్యూనిస్టు డిటెన్యూలు, 'బి', 'సి', తరగతి రాష్ట్రములలో డిటెన్యూలు మూడు నాల్గు వేలకు మధ్యగానున్నారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పరిశీలన

లక్నో, జులై 20: భారత కమ్యూనిస్టు పార్టీ పంథా మారినదను ప్రకటనవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారని ప్రభుత్వ ప్రతినిధి యొకడు నేడిచ్చట చెప్పెను. రాష్ట్రమునందలి వివిధ చెరసాలలలో 48 మంది కమ్యూనిస్టు లుండిరని, వారిని విడుదలచేయుసమస్య యికమీదట విచారింపబడవలసి యున్నదని ఆయన చెప్పెను. కమ్యూనిస్టుల కేసులను పునర్విచారించి గత మూడు మాసములలో రాష్ట్రీయ ప్రభుత్వమువారు దాదాపు 60 మంది డిటెన్యూలను విడుదలచేసియుండిరని ఆయన చెప్పెను.

'ఆకలివల్లచావులులేకుండా చేసేబాధ్యత మాదే'

(o)

ఆహారమంత్రి మున్షీ అభిప్రాయం

బొంబాయి, జులై 20: భారత ప్రభుత్వ ఆహారశాఖామంత్రి కె. ఎమ్. మున్షీ గారు ఈ వేళ బొంబాయిలోని ప్రోగ్ ప్రజలు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ, దేశంలో ఎవ్వడూకూడా ఆకలివల్ల కడుపుమాడిచావకుండా కాపాడే బాధ్యత తమిమీద ఉందనీ ఆహార పరిస్థితిని తాము వేయికళ్ళతో కనిపెట్టి చూస్తున్నామనీ, భీతిజనకమైన వార్తలు పుట్టించటం క్షేమకరంకాదనీ అన్నారు.

బెల్జియం సింహాసనంపై లియోపాల్డ్‌పు సంప్రతిష్ఠ

ప్రవాసం వదలిరావలసిందన్ని రాజుకు, పార్లమెంటు విజ్ఞప్తి

బ్రస్సెల్స్, జులై 20: ఇప్పటికి ఆరు సంవత్సరాలనుండీ ప్రవాసజీవితం గడుపుతున్న లియోపాల్డు రాజును, తిరిగి బెల్జియం సింహాసన మెక్కించుటకు పార్లమెంటు నేడు నిశ్చయించింది.

బెల్జియం ఉభయ శాసనసభ్యులు సంయుక్తంగా సమావేశమై, లియోపాల్డు పోదరుని రీజెన్సీని ముగించుటకు ప్రతిపాదితమైన బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుకు అనుకూలంగా 198 ఓట్లు మెజారిటీ వచ్చింది.

రాయలిస్టు లిబరల్ పక్షీయుడు కడు కాథలిక్కులతో ఓటు చేశాడు. ఉభయ శాసనసభలలోను మొత్తం సభ్యులసంఖ్య 387. లియోపాల్డు తిరిగి బెల్జియంరాజుగా రావాలా వద్దా అనే సమస్యపై యిదివరలో జనవాక్యం తీసుకోబడింది. ఈ జనవాక్యం పర్యవసానంగా ప్రభుత్వంలో ప్రతిష్ఠంభన రావడం అనంతరం కొత్త ఎన్నికలు జరిగి కాథలిక్కులు అధికారంలోకి రావడం జరిగింది. పార్లమెంటు యివాళ చేసిన నిర్ణయంతో, లియోపాల్డురాజు తిరిగి బెల్జియం రాజ్యాధిపతి యైనాడు.

పశ్చిమయూరప్ రాజ్యాల సైనిక బల అభివృద్ధి

బ్రస్సెల్స్ ఒడంబడిక దేశాల రక్షణ మంత్రుల సభా నిర్ణయం

పారిస్, జులై 20. బ్రస్సెల్స్ ఐడంబడిక తాలూకు ఐదురాజ్యాల రక్షణమంత్రులు పాంటైన్‌బ్లూలో సమావేశమై దురాక్రమణ ప్రతిఘటనకు స్వీయ బలాభివృద్ధి ఆవశ్యకమని నిర్ణయించారు.

సమావేశానంతరం, యీరాత్రి వెలువచ్చిన ప్రకటనలో,

"తమపై దురాక్రమణ జరుపుటకు వీలులేకుండా, పశ్చిమయూరప్ రాజ్యాలు తమతమ భూతల, నౌకా, వైమానికబలాలను అభివృద్ధి చేసుకోవాలి." అని బ్రస్సెల్స్‌రాజ్యాంరక్షణమంత్రులు చెప్పారు.

అంతర్జాతీయరంగంలో సైనికపరిస్థితిని తమతమ సర్వసేనానులు తయారుచేసిన పథకాలను, రక్షణమంత్రులు పరిశీలించారు. ఏమాత్రం విలంబన లేకుండా యుద్ధసామగ్రి ఉత్పత్తిని ఎక్కువచేయడానికి పూనుకోవడము, పశ్చిమయూరప్ రాజ్యాలు, తమతమ భూతల, నౌకా వైమానిక బలాలను అభివృద్ధి చేసుకోవడము అవసరమని రక్షణమంత్రులు గ్రహించారు"

బ్రస్సెల్స్ యూనియన్ రాజ్యాల రక్షణ మంత్రుల సమావేశంలో యిప్పటికది ఏడవది. ఈ సమావేశానికి సర్వసేనానులు హాజరవడం యిదే ప్రథమం.

'మండలిలో ఆరవ శాశ్వత స్థానాన్ని ఇండియాకు ఇవ్వాలి'

రష్యా ప్రతిపాదక

న్యూయార్కు, జులై 19. భద్రతా మండలిలో శాశ్వత సభ్యుల సంఖ్యను 6కు పెంచి ఆ ఆరోస్థానాన్ని ఇండియాకు ఇవ్వాలని తాము కోరుతున్నామని చెబుతూ రష్యా ప్రభుత్వంన్యూ ఢిల్లీకి ఒక రహస్య సందేశం పంపిందని 'న్యూస్‌వీక్' పత్రిక ఈ వేళ ప్రకటించింది. కొరియా వివాదంలో ఇండియాను పూర్తిగా తనవైపుకుతిప్పుకోవాలనే ఉద్దేశ్యం అట్లా ఉంచిమరో ప్రాన్యదేశానికి భద్రతామండలిలో ప్రాతినిధ్యం ఉంటటం ఎందుకైనా మంచిదనేఆలోచనతోగూడా రష్యా ఈ సూచనచేసి ఉంటుందని ఊహించబడుతున్నది.

వార్తశుద్ధబద్ధం

న్యూఢిల్లీ, జులై 21: భద్రతామండలిలో 6వ శాశ్వత సభ్యురాలిగా ఇండియా నుచేర్చుకోవలెనని సూచిస్తూ రష్యా రహస్య సందేశం పంపినట్లు న్యూస్ లీక్ ప్రచురించినవార్త శుద్ధాబద్ధమని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ఈ వేళ ఖండించింది.

న్యూఢిల్లీ, జులై 19: సీవాన్‌లో వున్న మన రాయబారి కార్యాలయంలో ఒక వాణిజ్య నిపుణుణ్ణికూడా నియమించడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

సురవర్దీపైనిషేధాజ్ఞ?

పర్యటన, ప్రసంగాలు చేయరాదని తూర్పు బెంగాల్ ఉత్తర్వు

ఢాక్కా, జులై 21: తూర్పు పాకిస్థాన్‌లో పర్యటన చేయరాదని బహిరంగ సమావేశాల్లో మాట్లాడరాదని సుహ్రావర్దీని తూర్పుబెంగాల్ ప్రభుత్వం కోరిందని పాకిస్థాన్ అబ్జర్వర్ అనే ఒక స్థానికపత్రిక నేడు వెల్లడిచేసింది.

టాంజిల్‌బై - ఎలెక్షను త్రిబ్యూనల్ ముందు పాంసుల్‌హాక్ తరఫున వాదించడానికి సుహ్రావర్ది ఢాకాకు వచ్చారు. ఈ బై ఎలెక్షనులో లీగు అభ్యర్థిని పాంసుల్‌హాక్ ఓడించాడు.

ఈ పనిమీద ఢాకాకువచ్చిన సుహ్రావర్ది తూర్పుబెంగాల్ రాష్ట్రంలో గ్రామసీమలలో పర్యటించడం ప్రారంభించారు. నిన్న ఉదయమే ఆయన ఈ పర్యటనను ముగించుకొని ఢాక్కాకు వచ్చారు.

నిన్న మధ్యాహ్నం తూర్పుబెంగాల్ హోం కార్యదర్శి సుహ్రావర్దీని కలుసుకొని, ఆయనపని అయిపోయినవెంటనే రాష్ట్రాన్ని వదిలిపోవలసిందిగా ప్రభుత్వం కోరుతున్నట్లు తెలియజేసినాడని ఈ పత్రిక వ్రాస్తున్నది.

సుహ్రావర్ది ప్రస్తుతం అవామీ లీగ్ అధ్యక్షులుగా వున్నారు. నేడు ఆ వ్యవస్థ తాలూకు కార్యకర్తలను కలుసుకొని దాని కార్యక్రమాన్ని గూర్చి వారితో రెండుగంటలపాటు వివరించారు.

'నెహ్రూ ప్రతిపాదనకు అమెరికా ఒప్పుకోవాలి'

ట్రూమన్ యుద్ధ ధోరణి: ప్రొగ్రెసివ్‌పార్టీ విమర్శ

న్యూయార్కు, జులై 20: అమెరికన్ ప్రెసిడెంటు ట్రూమన్ విశేషాధికారాలను వహించడాన్ని విమర్శిస్తూ, అమెరికా ప్రభుత్వం నెహ్రూ సూచనలను పాటించాలని ప్రొగ్రెసివ్ పార్టీ నాయకుడు సి. బి. బాల్డ్విన్ నేడొక ప్రకటన చేశాడు.

ట్రూమన్ కార్యక్రమం అమలు జరిగితే అమెరికా ఒక సైనికరాజ్యం కాక తప్పదని, ఇదంతా మరో ప్రపంచ యుద్ధం కొనసాగించడానికి జరుగుతున్న ప్రయత్నమని బాల్డ్విన్ స్పష్టం చేసాడు.

అటువంటి యుద్ధం నుంచి ఈ మానవులకాన్ని కాపాడడానికే, అమెరికన్ ప్రజలంతా, తమ ప్రభుత్వం నెహ్రూ శాంతి పథకాన్ని గుర్తించేటట్లు చేయాలని ఆయన హెచ్చరించారు.

ఇండోనీషియాలో ఫెడరల్ వ్యవస్థకు స్వస్తిచెప్పి ఎన్నికలద్వారా యూనిటరీ రాజ్యంస్థాపించడానికినిర్ణయం

జకార్తా, జులై 20: ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థనుండి తప్పించి, ఇండోనీషియాను యూనిటరీ రిపబ్లిక్ రాజ్యంగా నిర్మించే నిమిత్తం, దేశమంతటా త్వరలోనే ఎన్నికలు జరుపుటకు, జకార్తా, జోగ్జకర్తా రిపబ్లిక్ ప్రభుత్వాల ప్రతినిధులు యివాళ నిశ్చయించారు. వీరిక్కడ రెండురోజులుగా సమావేశమవుతున్నారు.

కొత్తగా నిర్మింపబడే ఇండోనీషియా యూనిటరీ రిపబ్లిక్‌లో, స్వపరిపాలనాధికార ప్రతిపత్తిగల రాష్ట్రాలు బోర్నియో సహా మొత్తం 10 ఉంటవి. ఈ రిపబ్లిక్ రాజధాని జకార్తా.

150 వేల ప్రజల కొక్కరు ప్రతినిధి చొప్పున, రాజ్యాంగపరిషత్తు ఎన్నికలు జరుగుతవి. రాజ్యాంగ పరిషత్ ఏర్పడే యీలోపున, ఒకే శాసనసభగల పార్లమెంటు ఉంటుంది. ఇది యిప్పటి ప్రజాప్రతినిధిసభ, సెనెట్, సలహాసంఘం, ప్రజాప్రతినిధిసభ కార్యవర్గం, వీటిలోని సభ్యులతో నిర్మాణమౌతుంది. ఇందుండే 10 రాష్ట్రాలు- పశ్చిమజావా, మధ్యజావా, తూర్పుజావా, బోర్నియో ఉత్తర సుమత్రా, మధ్యసుమత్రా దక్షిణసుమత్రా, సెలెబెస్, మలూకస్, సుండా దీవులు. రిపబ్లిక్‌కు ఉపాధ్యక్షుడు పదవిని తిరిగి యేర్పాటు చేయాలని గూడ సమావేశం నిశ్చయింపబడింది. బహుశః డా॥ మహమ్మద్ హట్టా ఉపాధ్యక్షుడవవచ్చు.

ఇండోనీషియాకు దచ్చియిణం

హేగ్, జులై 20: ఇండోనీషియాకు 20 కోట్ల గిల్డర్ల ఋణమిచ్చుటకు డచ్చి ప్రజా ప్రతినిధిసభ ఆమోదించింది.

గ్రోమికోకు బ్రిటిష్‌ప్రభుత్వ లిఖిత సందేశం

రాయబారి కెల్లీ అందజేశాడు

మాస్కో- జులై 20: కొరియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వం వైఖరిని విశదీకరిస్తూ, రష్యాలోని బ్రిటిష్ రాయబారి సర్ డేవిడ్ కెల్లీ రష్యా సహాయ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోకు లిఖితమైన సందేశం ఒకటి ఈ వేళ అందజేశాడు.

నెహ్రూ ఎచిసన్ ఉత్తర ప్రత్యుత్తరాలు

స్టాలిన్‌కు రాధాకృష్ణ అందచేశారు.

మాస్కో జులై 20: కొరియా సమస్యపై భారతప్రధాని పండిట్ నెహ్రూకు, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్‌కు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను, మాస్కోలోని ఇండియా రాయబారి రాధాకృష్ణ, మార్షల్ స్టాలిన్‌కు, సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోకు పంపినట్లు భారత రాయబార కార్యాలయం నేడుప్రకటించింది.

టిబెట్‌లో చైనా కమ్యూనిస్టుల వార్త

లండన్, జులై 20: చైనా కమ్యూనిస్టులు టిబెట్‌లో ప్రవేశించారని భారతదేశ పత్రిక ఒక వార్తను గృహపరిచే విషయమేదీ తెలుకు చేరలేదని బ్రిటిషు ప్రభుత్వ విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటించాడు.

గంటల పంచాంగం

వికృతి సం॥ నిజాషాఢ శు॥ అష్టమి
1950 సం॥ జూలై 22 శనివారం
శు॥ అష్టమి రా 8-13 చిత్ర సా 5-35 వర్జ్యం రా 10-51 ల 12-21 కు.
శు॥ నవమి జూలై 23 ఆదివారం
ఆ॥ నవమి రా 12-58 స్వా సా 4-10 వర్జ్యం రా 9-23 ల 10-52 కు.

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ నిజాషాఢ శు॥ అష్టమి
శనివారం

ట్రూమన్ హెచ్చరిక

"కమ్యూనిస్టులున్నారు జాగ్రత్త" అని స్వతంత్ర రాజ్యములకు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ చేసిన హెచ్చరికను ముఖ్యముగ ఆసియా దేశములు గమనింపవలసి యున్నది. ఆసియాలోని కమ్యూనిస్టు పక్షములు క్రొత్త పంథాను అనుసరింపనున్న సమయమున అమెరికా అధ్యక్షుని హెచ్చరిక వెలువడుటవలన ఆ హెచ్చరికకు కొంత ప్రాధాన్యమేర్పడినది. కమ్యూనిస్టు ప్రపంచమును స్థాపింపవలెనను రష్యా ఆశయము నందు ఎట్టి మార్పులేదు. అవకాశముల కొరకై వివిధ దేశములందలి కమ్యూనిస్టులు నిరీక్షించుచుండిరి. దక్షిణకొరియా అసమర్థతను తెలుసుకొని, ఏ వర్గము ఊహింపని సమయము చూచి కమ్యూనిస్టు ఉత్తరకొరియా దురాక్రమణ జరిపినది. ఫార్మోజాపై దండయాత్రకు, హాంకాంగ్ ఆక్రమణకు ముహూర్తము పెట్టుకొనుటలో చైనా కమ్యూనిస్టులు నిమగ్నమై యున్నారు. తూర్పు యూరప్‌లో యుగోస్లావియా ఆక్రమణకు బల్గేరియా, ఆల్బేనియా, రుమేనియాలు సన్నద్ధ మగుచున్నవి. ట్రూమన్ హెచ్చరించినట్లు ఎప్పుడు, ఎక్కడ కమ్యూనిస్టు దురాక్రమణ ప్రారంభ మగునో చెప్పుట కష్టము.

కనుక స్వతంత్ర రాజ్యములన్నియు అహర్నిశలు అప్రమత్తముగ నుండవలెను. కమ్యూనిస్టు దురాక్రమణ ప్రారంభమైన తరువాత ప్రతిఘటనకు కమ్యూనిస్టు ప్రతికూలశక్తుల సంఘటితి పరచుటకు ప్రయత్నించుటకంటె, అట్టి దురాక్రమణను నివారించుటకు ప్రయత్నించుటె అవశ్యకర్తవ్యమని కొరియా యుద్ధము హెచ్చరిక చేయుచున్నది. కొరియాలో ప్రారంభమైన కమ్యూనిస్టు దురాక్రమణ ఇతర ప్రాంతములకు వ్యాపింపకుండ చేయవలెనన్న అచట దురాక్రమణదారులను జయప్రదముగ ప్రతిఘటించుట అవసరమని ప్రజాస్వామిక రాజ్యములన్నియు అంగీకరించినవి. కొరియాలో కేవలము యుద్ధమును పరిసమాప్తము చేయుటెగాక, దురాక్రమణదారులు యథాస్థానములకు వెళ్ళిపోవుటకూడ ఇందుకు అవసరమని భద్రతామండలి తీర్మానమును ఆమోదించిన రాజ్యములన్నియు అంగీకరించినవి.

పండిట్ నెహ్రూ శాంతి ప్రతిపాదనల ఉద్దేశ్యముగాని, అమెరికన్ కాంగ్రెస్‌కు ట్రూమన్ పంపిన సందేశలక్ష్యముగాని అదియె. దానినెట్లు సాధించుట అను విషయములోనె పండిట్ నెహ్రూ ప్రతిపాదనలతో అమెరికా ప్రభుత్వము ఏకీభవింపలేకపోయెను. భద్రతామండలి ఆ దేశము ప్రకారము అమెరికా కొరియాలో దురాక్రమణను ప్రతిఘటించుటకు పూనుకొనెను. తిరిగి భద్రతామండలి ఆదేశించిన గాని, అచట యుద్ధమును విరమింపజాలదు. ఈ లోపున మిగత రాజ్యములు మాత్రము ఏక్షణములోనైన ప్రారంభము కాగల కమ్యూనిస్టు దురాక్రమణను నివారించుటకు తగిన చర్యలు తీసుకోవలెను.

భారతప్రధాని నెహ్రూకు స్టాలిన్ సమాధానం

పైకి మ్యూ వ్యాఖ్య

లండన్, జులై 19: "పండిట్ నెహ్రూకు, మార్షల్ స్టాలిన్ యిచ్చిన సమాధానం, పైకి చూడడానికి యెంతో న్యాయంగా కనపడుతున్నది." అని లండన్ టైమ్సు వ్యాఖ్యానించి పండిట్ నెహ్రూ సూచనను అమెరికా నిరాకరించడం విషయమై ప్రస్తావిస్తూ యిలా వ్రాసినది. "నెహ్రూ సూచనను అమెరికా నిరాకరించడం సవ్యమైనపని తప్పని సరిగూడా. భారతి ప్రధాని సూచన, మార్షల్ స్టాలిన్ సమాధానము తరచిచూస్తే, ఆయన సూచనను ఆమోదించుటకు ప్రబల అవరోధాలెన్నో ఉన్నవని స్పష్టమవుతుంది. మొట్టమొదటగా జరుగవలసినది "కొరియాలో యుద్ధవిరమణ, పూర్వపు సరిహద్దుకు కమ్యూనిస్టు దురాక్రమణదారుల తిరోగమనం."

లార్డ్ బీవర్‌బ్రూక్ పత్రిక డెయిలీఎక్స్‌ప్రెస్ సంపాదకీయంవ్రాస్తూ, అంతర్జాతీయ రంగంలో ఐక్యరాజ్యసమితి ఒక ఫీలుమార్షల్ స్టాలిన్ సమాధానం మరియొకసారి స్పష్టపరిచింది. ఐక్యరాజ్యసమితి చేసేది లేకపోగా, ఒక జేశానికి, ఒక జేశానికి మధ్య విద్వేషాన్ని క్రోధాన్ని రెచ్చగొడుతుంది" అని అన్నది.

మిగత బ్రిటిష్ పత్రికలుకూడా యిదేధోరణిలో వ్రాశాయి. ఒక్క డెయిలీవర్కర్, (కమ్యూనిస్టు పత్రిక) మాత్రం శాంతిసాధనయత్నాన్ని ప్రశంసించింది.

లిబరల్ మాంచెస్టర్ గార్డియన్ పండిట్ నెహ్రూ ఉద్దేశ్యాలు ఆశయాలు మంచిలే గాని, కొరియా సమస్యా పరిష్కారానికి ఆయన అనుసరించిన పంథా మంచిది గాదని వ్రాసింది. పండిట్ నెహ్రూ, బండిని లెచ్చి గుర్రముముందు కట్టినట్లు అపసవ్యంగా వ్యవహరించలేదా? అని గార్డియన్ ప్రశ్నించింది.

కమ్యూనిస్టుచైనాకు ప్రాతినిధ్యమిస్తూ భద్రతామండలిని పునర్నిర్మాణంచేయండల, కమ్యూనిస్టుచైనా రష్యాలో, కొరియా దురాక్రమణ దారులను బలపరుస్తూ, వారిచర్యను సమర్థిస్తవి. ఇదే రష్యా వైఖరి అని వ్రాసింది.

తూర్పు బెర్లిన్ పత్రిక ప్రశంస

ఐక్యరాజ్యసమితి యిప్పుడొక మూగ సందులో చిక్కుకొనిపోయింది. కొరియా సమస్యపై పండిట్ నెహ్రూ చేసిన శాంతి ప్రతిపాదన, యీసందులోనుంచి ఐక్యరాజ్య సమితిని బయటపడ వేసి రక్షించడానికి ఉద్దేశింపబడినదే. అసలు, యీ ప్రయత్నాన్ని సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీయే చేయవలసిఉన్నది. కాని ఆయన వాషింగ్టన్ అవలంబించిన దుష్టమార్గాన్నే అనుసరించి, ఐక్యరాజ్యసమితిమునుగడకే ముప్పు తెచ్చిపెట్టాడు" అని తూర్పుబెర్లిన్ పత్రిక టెగ్లెచెరుండ్‌ఘ్ వ్రాసింది

మార్షల్ స్టాలిన్ సమాధానం రాయబారాలకు కావలసినంత ఎడమిచ్చినదనికూడా యీ ప్రతిక వ్రాసింది.

ఆగ్నేయాసియా స్థితి: అమెరికా సమీక్ష

సర్వేకమిషన్ నాయకుని ప్రకటన

సైగాన్, జులై 20: కొరియాలో జరుగుతున్న సంఘటనలను దృష్టిలోపెట్టుకొని, ప్రాగ్దక్షిణ ఆసియా—పరిస్థితిని అమెరికా ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ పరిశీలిస్తూ పునస్సమీక్ష చేస్తున్నదని అమెరికా సర్వే కమిషన్ నాయకుడు ఎఫ్ మిల్బీ ఈ వేళ ఇక్కడ వెల్లడించాడు.

ప్రాగ్దక్షిణ ఆసియాలోని ఒక్కొక్క దేశమే పర్యటిస్తూ ఏ దేశానికి ఏవిధమైన సహాయము ఎంతసంపాదించాలి అన్నది తాము అంచనా వేసి సంగ్రహంగా నివేదికలు ఎప్పటికప్పుడు పంపుచున్నామనీ ఆయన చెప్పాడు. ఇండోచైనా చాలా కీలకమైన స్థానంలో ఉందనీ, ఇండోచైనాకు చేయవలసిన సహాయంగురించి రెండువారాల్లో విదేశాంగశాఖకు సంగ్రహాని పేజిక పంపుతామనీ వెల్లడించాడు. కమ్యూనిస్టు చైనాగనక ఇండోచైనామీద దాడి చేస్తే అమెరికా కొరియాలోవలెనే తప్పక ఆగుకుంటుందనే హామీ ఏమీ ట్రూమన్ ఇంతవరకు ఇవ్వలేదని ఆయన అన్నాడు.

ఇండోచైనాలోని ఫ్రెంచిసైన్యాలకు విమానాలు టాంకులు మొదలైన యుద్ధసామగ్రి అత్యావసరంగా కావాలని సర్వే మిషన్ వారికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

అశుతోష్ లాహిరీ విడుదలకు ఉత్తర్వు

మహాసభ నాయకుడు

న్యూఢిల్లీ, జులై 20: ఏప్రిల్ 1 వ తేదీ నుంచి నిర్బంధంలో ఉన్న హిందూమహాసభ నాయకుడు శ్రీ అశుతోష్ లాహిరీని విడుదల చేయవలసిందిగా ఢిల్లీ ఛీఫ్ కమిషనరు ఈ వేళ ఉత్తర్వు జారీ చేశాడు.

ప్రివంటివ్ డిటెన్షను చట్టంక్రింద తన అరెస్టుచేయటం అక్రమమని పేర్కొంటూ ఆయన కాంస్టిటిషనులు పెట్టి రెండూ సుప్రీంకోర్టులో ఓడిపోయినాడు.

భారత సంస్కృతి ప్రాశస్త్యము

మనఅఖండవిజ్ఞానాన్ని నిత్యజీవితంతో సంధింపజేయాలని మున్షీ ఉద్బోధ

బొంబాయి, జులై 20: "ప్రాచీన భారతి విజ్ఞానము మహత్తరమైనది. ఇట్టిమాహాత్మ్యము కలదగుట చేతనే అది కాలముయొక్క ఢక్కాముక్కీలకు ఆగకలిగెను. ఈ విజ్ఞానమును మీ జీవితములలో అనుసంధింపుడు," అని భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ కె. ఎమ్. మున్షీ గారు బొంబాయి సంస్కృత మహావిద్యాలయము, గీతావిద్యాలయముల 15వ పట్టప్రదాన సభలో ప్రసంగించుచు చెప్పిరి.

"ఈజిప్టు, గ్రీసు, రోమ్ విజ్ఞానములు నశించినవి; నాటి ఉనికి చిత్రవస్త్రప్రదర్శనశాలలో మాత్రమే. కాని అన్నిటికంటె ప్రాచీనమైనదగు భారత విజ్ఞానము సజీవముగా నున్నది. కాలప్రవాహము దానిని పరిపూర్ణము గావించినది. ప్రతియుగపరిస్థితులకును అది రూపొసంగినది. ప్రతియుగపరిస్థితులను దానికి రూపొసంగినవి' అని మున్షీగారనిరి.

మనలో ఉత్తమోత్తములకు వారికి ఆత్మసాక్షాత్కారమును, పరిపూర్ణత్వమును కలిగించు శక్తులలో భిన్నపద్ధతులకు మించినదిలేదని శ్రీ మున్షీగా రనిరి.

"సంస్కృతికిని నాగరికతకును భేదము కలదు. నాగరికత యనగా ఒకానొక యుగమునకు జెందిన భౌతికసంపత్తి. విజ్ఞానము లేక సంస్కృతి యనగా మహత్తరమైన ఒక జాతి వారు జీవించు విలక్షణమైన పద్ధతి. ఒకానొక ప్రజల చరిత్రలో బాగా నిర్వచించబడిన భావములు ధారావాహికముగా ప్రవహించి ఆయా ప్రజల వైజ్ఞానిక, కళాజీవితమునకు రూపొసంగునప్పుడు సంస్కృతి అచ్చిన్నమగు ప్రవాహమువంటిదగును. కాలము గడచినకొలది దానిబలము, సంపద, వైలక్ష్యము హెచ్చును. మన విజ్ఞానమును ఆర్య విజ్ఞానమనుచున్నాము. కాని నిజముగా నదిప్రపంచ విజ్ఞానము. దానికి హద్దులులేవు. ప్రపంచమునందలి అనేకజాతులవిజ్ఞానము సమ్మిళితమై భారత విజ్ఞానమైనది. కాని దీనికి ఆధారము ఆర్య విజ్ఞానమే. ఆర్యులు దానికి ప్రాణము పోసిరి. ఆర్యులు ప్రజలను జయించలేదు. వారు ఆత్మజయము గాంచిరి. ఈ విజ్ఞానమునకు ఆధారభూతములగు సిద్ధాంతముల నవలంబించి మనలో ఉత్తమోత్తిమములగువారు పరిపూర్ణత్వముపొందిరి. ఏజాతి జీవిత విధానమునకు ఈప్రధాన సిద్ధాంతములు ఊతగఱ్ఱలుగానుండవో ఆజాతి విజ్ఞానము, దానితో బాటు ఆజాతి నశించును" అని శ్రీ మున్షీ గారు చెప్పిరి.

వీట్‌మిన్ గెరిల్లాలపై ఫ్రెంచివారి ముట్టడి

సైగాన్, జులై 20: నీటిలోనూ, నేలమీద నడువగల, టాంకుల సహాయంతో, ఫ్రెంచి వీట్నాం సైన్యాలు, నిన్న వీట్‌మిన్ గెరిల్లాలపై కేమన్ ద్వీపకల్పంలో ఘోరీయెత్తున ముట్టడి ప్రారంభించినవి. ఇది దక్షిణ ఇండోచైనాలో పరిపంటకు ప్రసిద్ధికెక్కిన ప్రాంతము.

ఫ్రెంచి వీట్నాం సైన్యాలు, కేమన్ ప్రాంతాన్ని గెరిల్లాలు లేకుండా తుడిచిపెట్టినట్లుగూడా విశ్వసనీయంగా తెలియవచ్చింది.

కమ్యూనిస్టుచైనా సరిహద్దుకు సమీపంగా ఉన్న డెల్టాప్రాంతంలో. హైఫాంగ్ రేవు పరిసరాలలోనూ, ఫ్రెంచి వీట్నాం గెరిల్లాలను నిశ్శేషం చేసినవట.

87 మంది ఖైదీలుగా చిక్కారని, రెండు మరఫిరంగులు, ఒక శతఘ్నీ, 23 తుపాకులు, కొంత మందుగుండు సామాగ్రి పట్టుపడిందని ఫ్రెంచి సైనిక కార్యాలయం ప్రకటించింది అక్రప్రాంతంలో మరికొంత దక్షిణంగా ఒక చోట 50 మంది గెరిలాలు హతులైనారని 40 మంది ఖైదీలుగా చిక్కుపడ్డారనియు ప్రకటన తెలియజేసింది.

నాసిక్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షత

టాండన్ అంగీకారం

అలహాబాదు, జులై 20: ఉత్తర ప్రదేశ కాంగ్రెసు సేవకుల కోరికపై భారత జాతీయ కాంగ్రెసు 56వ మహాసభ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నిలవటానికి యు. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌గారు అంగీకరించిరని తెలుస్తున్నది.

నాసిక్ కాంగ్రెస్‌కు అధ్యక్ష ఎన్నిక వివరాలు

కళా వెంకట్రావుగారి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 20: రాబోయే కాంగ్రెసు మహాసభకు అధ్యక్షుణ్ణి ఎన్నుకోటానికి అనుసరించవలసిన కార్యక్రమాన్ని వివరిస్తూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఈవిధంగా నేడొక సర్క్యులరు జారీచేశారు: ఈసారి కాంగ్రెసు మహాసభ నాసిక్‌లో ఆగస్టు 12 వ తేదీన జరపటానికి నిశ్చయించటమైనది. అధ్యక్షుపదవికి నామినేషన్లు ఆగస్టు 8 వ తేదీ సాయంత్రం 5 గం. లోపుగా అందాలి. నామినేషన్లు ఉపసంహరించుకోటానికి గడువు 18 వ తేదీ సాయంత్రం 5 గం. వరకు ఇవ్వబడినది.

ఎన్నికలు 26 వ తేదీన జరుగుతవి. వివిధ రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు తమ తమ అధ్వర్యాన జరిగిన వోటింగు ఫలితాలు ఏ. ఐ. సి. సి. కి 27 వ తేదిలోగా అందజేయాలి. ఫలితం 28 వ తేదీన ప్రకటించబడుతుంది. కాంగ్రెసు నిబంధనావళిలోని 16 వ సూత్రం ప్రకారం నామినేషన్ పత్రంమీద 10 మంది డెలిగేట్లు సంతకాలు చేయాలి.

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షతకు పోటీ

తిరుచ్చి, జులై 21: ఈ సారి తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షు పదవికి ఎస్. బి. ఆదిత్యన్ గారు పోటీ చేస్తారని తెలుస్తున్నది. ఎన్నిక ఆగస్టు 26 వ జరుగుతుంది.

కొరియా యుద్ధ పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వ ప్రయత్నం

మాస్కోలోని రాయబారి కెల్లీ గ్రోమికోతో జరిపిన మంతనాల వైనం: కామన్సులో ప్రధాని అట్లీ వివరణ

లండన్, జులై 20: కొరియా విషయమై భద్రతామండలిలో చర్చ జరిగినప్పుడు సోవియట్ రష్యా హాజరు కాలేదు కాబట్టి ఈసమస్యను శాంతియుతమైన మార్గాలద్వారా పరిష్కరించడానికిగాను బ్రిటన్ స్వయంగా రష్యన్ ప్రభుత్వంతో సమాలోచనలకు దిగింది. అని నేడు బ్రిటిష్ ప్రధాని అట్లీ ఈమధ్య మాస్కోలో జరిగిన ఆంగ్లో-సోవియట్ సమాలోచనలనుగూర్చి కామన్సులో ప్రకటించారు.

బ్రిటిష్ రాయబారి సర్ డేవిడ్ కెల్లీ సోవియట్ ఉపవిదేశాంగమంత్రి ఈ ఉద్దేశంతో కలుసుకొనగా, కొరియావిషయాన్ని శాంతియుతంగా పరిష్కరించు కోవాలనే తమకును వున్నదని, అందుకు తగిన సూచనలు ఏమన్నా చేస్తే సంతోషించగలమని గ్రోమైకో సర్ కెల్లీకి తెలియజేసారు.

సోవియట్ ఉపవిదేశాంగమంత్రికి ప్రత్యుత్తరం ఇస్తూ ఉత్తర కొరియాలు యుద్ధాన్నాంచి విముఖులయ్యేటట్లు రష్యా తన ప్రాముఖ్యాన్ని వినియోగించి ప్రయత్నించాలని బ్రిటిషుప్రభుత్వం వాంఛిస్తున్నదని సర్ కెల్లి విన్నవించారు.

మొదటిసారి కెల్లీ-గ్రోమైకో సమావేశంలో సమాలోచనలు ఇంతవరకే జరిగాయి. తిరిగి వీరిద్దరు జులై 11 వ తేదీనాడు సమావేశమైనారు. ఈ రెండో సమావేశంలో సర్ కెల్లీ తిరిగి కొరియాలో జరుగుతున్న యుద్ధాన్ని అరికట్టే విషయమై గ్రోమైకోతో ప్రస్తావించారు. శాంతిని వాంఛిస్తున్నవారంతా కలిసి కొరియాలో యుద్ధం ఆగేటట్టున్నూ, ఉత్తరకొరియా సైన్యాలు 38 వ అక్షాంశందాటి అవతలకు పోయేటట్లున్నూ చూడాలని బ్రిటిష్‌ప్రభుత్వం వాంఛిస్తున్నట్లు తెలియజేసారు. ఈ పనిని నిర్వహించడంలో కొరియా సమస్యకు సంబంధించిన ఇతర విషయాల ప్రమేయం అనవసరమని సర్ కెల్లీ స్పష్టంచేశారు.

అంతేకాకుండా అసలు కొరియాలో యుద్ధం ప్రారంభం కావడానికి కారణం ఉత్తరకొరియన్‌లు 38 అక్షాంశం దాటి రావడమే కారణమని, అందువల్లనే ఐక్యరాజ్యసమితిలో ఒక సభ్యరాజ్యంగా బ్రిటన్ మరోసభ్యరాజ్యమైన రష్యాను ఉత్తర కొరియన్‌లు 38 అక్షాంశంమీదకు తిరిగిపోయేటట్లు చూడాలని కోరుతున్నదని సర్ కెల్లీ రష్యా ఉపప్రధానికి తెలియ జెప్పారు.

ఈసమాలోచనలు నడిచిన అనంతరం గ్రోమైకో, సర్ కెల్లిని తిన్న జులై 17 వ తేదీనాడు కలుసుకోవలసిందిగా కోరారు.

తిరిగి జులై 17 వ తేదీనాడు కెల్లీ, గ్రోమైకో సమావేశం జరిగింది. ఈసమావేశములో గ్రోమైకో, తిరిగి భద్రతాసంఘం సమావేశమై, కొరియా సమస్యను చర్చించాలని సూచించారు. ఈభద్రతా సంఘ సమావేశంలో కమ్యూనిస్టు చైనాకు తప్పకుండా ప్రాతినిధ్యం వుండాలని గూడా ఆయన కోరారు. అంతేకాక, కొరియన్ ప్రజాప్రతినిధులు చెప్పేది గూడా భద్రతా సంఘం వినవలసి వుంటుందని స్పష్టంచేసారు.

అందుమీదట సర్ కెల్లీ కమ్యూనిస్టు ప్రాతినిధ్యం విషయమై బ్రిటిష్ ప్రభుత్వం ఏమిభావిస్తున్నదో, అందరకు తెలిసివున్నదే గాబట్టి, దానినిగూర్చి ఇప్పుడు వేరే చెప్పవలసింది ఏమీలేదని గ్రోమైకోకు సమాధానం ఇచ్చారు. అయినా, కొరియాసమస్యకున్నూ కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్యానికిన్నీ ముడిపెట్టడం ఔచిత్యరహితంగా కనుపించడంలేదని ప్రస్తుతం దక్షిణకొరియాలో జరుగుతున్న యుద్ధం రక్షణ సమితి రాజ్యాలమీద జరుగుతున్నదని స్పష్టం చేసారు.

సర్ కెల్లీ సోవియట్ ఉపవిదేశాంగమంత్రికి ఈసమావేశంలో ఒకప్రశ్న వేసారు. కొరియా సమస్యను భద్రతాసంఘం విచారణకు తీసుకురావాలని, అందులో కమ్యూనిస్టు చైనా ప్రతినిధి పాల్గొనాలని మీరు అంటున్నారుగదా! ఇదంతా కొరియాలో యుద్ధం కొనసాగుతూ వుండగానే. జరగాలని మీఅభిప్రాయమా? అని సర్ కెల్లీ ప్రశ్నించారు.

గ్రోమైకో ఈప్రశ్నకు సమాధానం ఇస్తూ, కొరియా సమస్యను సమగ్రంగా పరిష్కరించడమే భద్రతామండలి చేయవలసినపని అని చెబుతూ, ఇంతవరకు జరిగిన సంభాషణల వివరాన్ని, అందులో బ్రిటిషు ప్రభుత్వం అనుసరించిన పంథాను పేర్కొంటూ ఒక రిపోర్టు సోవియట్ ప్రభుత్వానికి సమర్పించవలసిందని కోరారు.

కెల్లీ-గ్రోమైకో సంభాషణలను వివరించిన అనంతరం ప్రధాని అట్లీ, అందు మూలంగా బ్రిటన్ సాధించదలచుకొన్న ఆశయాన్ని పేర్కొంటూ, కొరియాలో యుద్ధాన్ని ఆపడము అనేదే బ్రిటిషు ప్రభుత్వం ఆశయమని, భద్రతాసంఘం తీర్మానాన్నే బ్రిటన్ పాటిస్తున్నదని చెప్పారు. అదేకాక, కొరియాలో శాంతి స్థాపనకున్నూ, మరో ఇతర సమస్యకున్నూ ముడిపెట్టడం పనికిరాదని గూడా బ్రిటన్ భావిస్తున్నట్లు ఇంగువల్ల స్పష్టమౌతున్నదని తెలియజేశారు. పోతే అక్కడ కొరియాలో రష్యా తన శక్తిని వినియోగించి, యుద్ధాన్ని అరికట్టడమే కాకుండా, ఉత్తర కొరియన్‌లు 38 వ అక్షాంశాన్ని దాటి వస్తక్కపోయేటట్లు చూస్తుందనికూడా తాము ఆశిస్తున్నట్లు అట్లీ స్పష్టంచేశారు.

ఇంతలో ఒక కార్మికసభ్యుడు లేచి కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్యం విషయమై బ్రిటన్ భద్రతాసంఘానికి విజ్ఞప్తి చేయడాన్ని గూర్చి ఆలోచిస్తుందా? అని ప్రశ్నించారు.

"కొరియా సమస్య, కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్యానికి సంబంధంలేదని; అది వేరు; ఇది వేరు అని ప్రధాని అట్లీ ప్రత్యుత్తరం చెప్పారు. ఈ విషయంలో చేరాలకు తావు లేదనికూడా ఆయన స్పష్టంచేశారు.

కాంగ్రెస్‌కు ప్రెసిడెంటు ట్రూమన్ ఇచ్చిన సందేశాన్నిగూర్చి ప్రస్తావిస్తూ, బ్రిటిష్‌ప్రభుత్వం ఆయన అట్లాచేసినందుకు సంతోషిస్తున్నదని అట్లీ అన్నారు. ప్రపంచ శాంతికోసం ఐక్యరాజ్య ధర్మప్రణాళికకు అనుసరించి తన బాధ్యతలను నిర్వహించడానికి అమెరికా ఈవిధంగా పూనుకోవడం శాంతిరక్షణకోసం ఆ రాజ్యం ఎంత కృతనిశ్చయమై వున్నదో వ్యక్తంచేస్తున్నదని అట్లీ చెప్పారు. ముఖ్యంగా దక్షిణ కొరియా సహాయం చేసే విషయమై ప్రెసిడెంటు ట్రూమన్ ప్రస్తావించడం ఉచితం గావుండి. అదేకాక అమెరికా తన సర్వళక్తులను ఈవిధంగా సమీకరించుకోవడం చూస్తే, అన్ని స్వతంత్ర రాజ్యాలకు అందులోను ముఖ్యంగా దక్షిణ కొరియన్‌లకు, వారికి మల్లే ఇటువంటి దురాక్రమణలకు గురికాగలవారికి ధైర్యాన్ని ఉత్సాహాన్ని చేకూరుస్తున్నది అని అట్లీ అన్నారు.

ట్రూమన్ వెల్లడించిన ఆశయాలకు చేయూత నివ్వాలన్నది బ్రిటిష్ ప్రజల వాంఛితం అయినప్పటికిన్నీ, ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక పునర్నిర్మాణం కొసం పాటుపడుతున్నది. గనుక అంతగా చేయగల్గింది ఏమీ లేకపోయినా, ఓపినంతలో తగినంతగా చేయూత నివ్వడానికి బ్రిటన్ ఎప్పుడు సిద్ధమేనని అట్లీ వెల్లడి చేశారు.

అట్లీ మాట్లాడిన అనంతరం ఆంథోనీ ఈడెన్ మాట్లాడుతూ, ట్రూమన్ సందేశం ప్రపంచ రాజ్యాలకు ఉత్సాహ కారణమైనదని అన్నాడు.

బాక్, జులై 20: ఇంతకుపూర్వం మానవులలోకంపడిన బాధలు ఇకముందు తలఎత్తకుండా వుండాలంటే శక్తిసంపన్నతద్వారా శాంతిని సాధించవలసి వుంటుందని చర్చిల్ నేడిచ్చట మాట్లాడుతూ అన్నారు.

ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలు సవ్యంగా కొనసాగడానికి ఎన్ని అడ్డంకులో వస్తున్నాయని, అయినా, సమితి తన కార్యక్రమాలన్నిటిని ధైర్యంతో కొనసాగిస్తున్నదని అంటూ, త్వరలో పెద్దయుద్ధం ఏదీ వస్తుందన్న నమ్మకం తనకు లేదని చర్చిల్ స్పష్టం చేశారు.

కాని ఇంగ్లీషు భాషను మాట్లాడే రాజ్యాలు బలహీనంగా వున్నా, స్వాతంత్ర్య రక్షణార్థం అమెరికా నడుంకట్టు కోకపోయినా తక్కిన ప్రజాస్వామ్య రాజ్యాలు శాంతి రక్షణ పట్ల కృత నిశ్చయులు కాకపోయినా ప్రపంచం నానా అవస్థల పాలు కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ప్రపంచంలో స్వాతంత్ర్య సంరక్షణార్థం అమెరికా నడుం కట్టుకొన్నందుకు తాను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. ఈకార్యక్రమ నిర్వహణలో, ఒక్క బ్రిటనేగాక తక్కిన కామన్వెల్తు రాజ్యాలు వాటితో సహకారం నెరపుతున్న ఇతర రాజ్యాలు గూడా తోడుపడగలవన్న నమ్మకాన్ని ఆయన వెల్లడించారు.

కొరియాకు బ్రిటిష్ పదాతి దళం

మంత్రివర్గ నిర్ణయం?

లండను, జులై 20: బ్రిటిష్ మంత్రివర్గం యీ వేళ సమావేశమై, త్వరలో కొరియా యుద్ధరంగానికి ఒక పటాలం సైన్యాన్ని పంపుటకు నిశ్చయించినట్లురూఢిగా తెలియవచ్చింది.

బ్రిటన్ అమెరికాకు తోడుగా కొరియాకు పదాతిసేనలను పంపకపోయినట్లయితే, అమెరికన్ ప్రజాభిప్రాయం తమకు ప్రతికూలంగా మారుతుందనే భయంతోటే అట్లీ మంత్రివర్గం యీ నిర్ణయానికి వచ్చిందట. యు. పి. ఐ.

కొరియా యుద్ధము

కాలుకేసులు

పలుమరు సజ్జనుండు ప్రియ
భాషలవల్కు; గఠోరవాక్యముల్
పలుకక; డొక్కానొప్పు డవి
పల్కిన, గీడును గాదు నిక్కమే;
చలువకు వచ్చి మేఘు డొక
జాడను దా పడగండ్ల రాల్చినన్
శిలలను నోటు? వేగిర మె-
శీతల నీరముగాక భాస్కరా!

సత్పురుషుడైనవాడు పరిసాటిగా ప్రియమైన మృదువైన మాటలనే మాట్లాడుచుండును. కఠినమైన వాక్యములు పలుకడు. ఒకానొక సందర్భములో అటువంటి కఠినవాక్యములను పల్కినప్పటికి, అందువల్ల హాని ఏమియును కలుగదు. ఇది-నిజం. ఏ విధంగానంటే, వర్షం కురిపించి లోకాన్ని చల్లబడేటట్లుగా చేయడానికి మేఘుడువస్తాడు. కాని ఒక్కొక్క సందర్భములో వడిగండ్లు కూడా రాలుస్తాడు. కాని అవి త్వరలోనే చల్లనినీళ్లుగా మారునే గాని, రాళ్లుగానే ఉండవుగదా భాస్కరా?

* * *

సత్పురుషుడు అంటే మనస్సులోను వాక్కులలోను క్రియలలోను కూడా మంచిపురుషుడు అని అర్థం చేసుకోవాలి. ఈ కాలపు "జంటిల్మెన్" అనబడే వారుఅందరూ బాహ్యవ్యవహారప్రపంచంలోనికి సత్పురుషులుగానే తిరుగుమా చేయబడుతున్నారు. ఎందుచేతనంటే దొరల మర్యాదలు కొన్ని పాటించగల్గి, వాళ్లందరూ దొడ్డవాళ్లే అను అభిప్రాయం ఆంగ్ల సంస్కార సంపర్కంవల్ల మనకు కలిగింది. "అయ్యా లోపలికి దయచెయ్యండి" అని పీటవేస్తే చాలు. "థాంక్యూ" అని అంటనే వారి మర్యాదకు మన కృతజ్ఞత చూపించాలి. ఈ మధ్యకాలంలో యీ మర్యాదలు ఇంగ్లీషు చదువుకొన్న ఆడపిల్లలకు కూడా ప్రబలమైనాయి. ఇంగ్లీషు చదువుకొన్న ఒక యువతి పొరుగింటివారిని పేరంటానికి పిలువడానికి వెళ్లింది. పొరుగింటి యజమానురాలును వచ్చి బొట్టు పెట్టించుకొనవల్సిందని కోరింది. మా అక్కయ్య కుమారుడు పుట్టినరోజు పండుగ చేస్తాం గనుక చిందుభోజరానికి రావాలని చెప్పింది. పొరుగింటి యిల్లాలువచ్చి మెగమున కుంకుమబొట్టు పెట్టించుకున్నది. అందుకుగాను బొట్టుపెట్టిన పడుచుపిల్ల వెంటనే "థాంక్యూ! మీరు తప్పకుండా రావా" లన్నది. ఆ మాట ఆ పూర్వోత్తరపు యిల్లాలుకు అర్థం కాలేదు. "నేనుమాత్రం వస్తాను భోజనానికి, వచ్చేవాళ్లు మాయింట్లో ఇంకెవ్వరూ లేరు. థాంక్యూ మీరూ తప్పకుండా రావాలంటా వేమిటి?" అని అడిగింది. కాని, ఇంగ్లీషు వాసనలతో పరిమళిస్తున్న ఆ పిల్ల ఆయిల్లాలు అడిగినదానికి జవాబు చెప్పలేక చెప్పకుండానే వెళ్ళిపోయింది.

* * *

ఈ ఆంగ్లమానస పుత్రికయే మరొకరి యింటికి పేరంటానికి పిలువడానికి వెళ్లింది. ఆ యింటి యిల్లాలు యింటికి దూరమైంది. అందుచేత ముట్టుకొని పెట్టడానికి వీలులేదని అభ్యంతరం చెప్పింది. తనకు బొట్టుపెట్టే బదులుగా తనయింటిగడపకు కుంకుమబొట్టు పెట్టవలసిందని చెప్పింది. వెంటనే ఆపిల్ల గడపకు బొట్టుపెట్టి మామూలు అభ్యాసం చొప్పున మళ్లీ "థాంక్యూ" అన్నది. ఈ "థాంక్యూ" అనే మాటను ఆ ద్వారబంధంతో అన్నదో ఏ నియమం నిర్బంధం సందర్భ సంబంధం లేకుండానే అన్నదో ఆ పిల్లకే తెలియాలి. ఆ బ్రహ్మకే తెలియాలి.

ఇంగ్లీషువాళ్లల్లో దొరసాని ముద్దుపెట్టుకోనిస్తే దొరగారు "థాంక్యూ" అని వెంటనే అంటారుట. ఈ విధంగా తెల్లవాళ్లు రాత్రి తెల్లవార్లూ "థాంక్యూ! థాంక్యూ!" అంటూనే కలవరిస్తూ కాలక్షేపం చేస్తూఉంటారేమో! "పానీయంబులు ద్రావుచున్ నుడువుచున్ హాసలీలా నిద్రాదులు సేయుచున్" సంతత శ్రీమన్నారాయణ చేసి ప

జాన్ ఉత్తరకొరియన్ల వశం

వీధులలో బాహాబాహీ యుద్ధం: పట్టణానికి 4 మైళ్లుతూర్పుగా అమెరికా సేనల నిర్గమనం

కొరియా, మకార్థరు కార్యాలయం, జులై 21: నిన్న అర్థరాత్రి సమయాన, టాంకుల కాల్బలాల యుద్ధం నడుచిన తరువాత అమెరికను బలాలు జేజాన్‌నుంచి నిష్క్రమించినట్లు నేడు మకార్థర్ 111-వ ప్రకటన తెలిపింది.

అధికసంఖ్యలో ఉత్తరకొరియన్ బలాలు, ఫిరంగులతోనూ, టాంకులతోనూ హోరాహోరీగా పోరాడడంచేత 24-వ అమెరికన్ కాల్బల దళంవారు జేజాన్‌కు తూర్పుగా షుమారు 4 మైళ్లదూరాన తమ స్థావరాలు ఏర్పరచుకొనవలసి వచ్చింది. జేజాన్ ఆక్రమణ పూర్తిఅయిందని ఉత్తరకొరియన్ ప్రకటన తెలియజేస్తున్నది.

ఒకరోజల్లా ఘోరమైన యుద్ధంచేసి తగలబడుతున్న జేజానను విడిచి పుచ్చిన 24 వ అమెరికనుల కాల్బలదళంవారు ఈ నగరానికి తూర్పుగాఉన్న సన్ననిలోయలో చేరి ఉత్తర కొరియనులు ముందుకు రాకుండా నిరోధిస్తున్నారు. వీరు జులై 5 నుంచి తమ కంటె చాలా రెట్లు అధికమైన బలాలను అద్భుతంగా నిలువవేసి, కమ్యూనిసుసీవలు ముందుకురావడం కష్టతరం చేస్తున్నారు.

జేజాన్ పతనంవల్ల కొరియా ప్రజలకు వ్యాకులం కలిగించి నప్పటికీ యుద్ధదృష్ట్యా అంతనష్ట దాయకంకాదు. ఇప్పుడు అమెరికను సైనికులు ఆక్రమించే ప్రాంతం దాడి కాచుకొనడానికి చాలా అనుకూలమైనది.

దక్షిణ కొరియను బలాలు తమ స్థావరాలను రక్షించుకొంటూ శత్రువులపై దెబ్బ తీస్తున్నవి. వారికి చెందిన ఒక దళం యోచాన్ నగరాన్ని పట్టుకొనడానికై ఎదురుదాడి చేసింది. ఈ నగరం గడచిన మూడు రోజులలో చాలసార్లు చేతులు మారింది. ఇది జేజానకు 60 మైళ్ళ దూరాన ఈశాన్యంగా ఉన్నది.

మరొక దక్షిణ కొరియను దళం, టాన్యాంగ్‌కు 10 మైళ్ళ దూరంలో గల పుంగీ పరిసరాలకు చొచ్చుకొని పోయి ఉత్తర సైనికశేషాన్ని నిర్మూలిస్తున్నది.

అమెరికనులకు గల ప్రమాదం

జేజాన్ రంగంలో గల అమెరికను సేనలకు చక్రబంధంలో చిక్కుకొనే ప్రమాదం ఏర్పడుతున్నది. 20 మైళ్ళ దూరాన నైరృతిదిక్కుగా ఉత్తర కొరియనులు 4వ దళానికి చెందిన బలాలు కనిపించినవి.

ఈదళాలు నిర్విఘ్నంగా ముందుకు రావచ్చును. కాని అమెరికను సేనలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడినట్లయితే విమానదాడుల ద్వారా చక్రబంధం ఛేదించబడుతుందని జనరల్ మకార్థర్ ప్రకటన తెలిపింది.

నిన్న అమెరికను సూపర్‌ఫోర్ట్రెస్ విమానాలు 8కి వ అక్షాంశరేఖమీదుగా ఉత్తరాన ప్యోంగ్యాంగ్ వరకూ వెళ్లి ఒక ఉ. కొరియను విమానకేంద్రంపైనా వంతెనలపైనా బాంబులు వేసినవి. జేజాన్ ప్రాంతంలో సూపర్‌ఫోర్ట్ విమానాలు రెండు యాక్ 9 యుద్ధ విమానాలను పడగొట్టినవి. యాక్ విమానం నడిపే వాడొకడు పారాషూట్ సహాయంతో కిందికి దిగి పోయినాడట.

ప్యోంగ్యాంగ్ సమీపంలో తమమీదికి వచ్చిన యాక్ విమానాలను సూపర్‌ఫోర్ట్ విమానాలు తరిమికొట్టినవి. రెండు శత్రు విమానాలు దెబ్బతిన్నవి. రెండుసూపర్‌ఫోర్ట్ విమానాలుకూడా దెబ్బతిన్నవిగాని అన్ని విమానాలూ తిరిగివచ్చినవి.

యాంగ్టాన్ పట్టణం సర్వనాశనం

కొరియా, జులై 21: బ్రిటిష్ అమెరికన్ యుద్ధఓడలు కొరియా తూర్పుకోస్తా పట్టణం యాంగ్‌టాంగ్‌ను ఫిరంగి కాల్పులతో ధ్వంసధూళి చేసివేసినవని నేటి అధికార ప్రకటన తెలుపుతున్నది. మొన్న బుధవారం రాత్రి ఈ ముట్టడి జరిగింది. దాడి ఫలితంగా భయంకరమైన ఫలితాలు ఏర్పడినట్లు పట్టణం సర్వనాశనమైనట్లు కూడా అధికార ప్రకటన తెలుపుతున్నది.

అమెరికన్ల వెనుకంజ

అమెరికను కత్యులను అధిగమించిపోయిన ఉత్తర కొరియను గెరిల్లాలు ఉత్తర కొరియను బలాల దాడికి తోడ్పడడంచేత అమెరికనులు వెనుకకు తగ్గవలసి వచ్చింది.

ఒకరోజల్లా జేజాన్ వీధులలో యుద్ధం చేసిన అమెరికను బలాలు శత్రువుల తుపాకులను ఎదుర్కొంటూ బయటికి రావలసి వచ్చింది.

రెండు వారాలనుంచి అవిరామంగా యుద్ధంచేసిన 34 వ అమెరికను రెజిమెంటు శకటాలు మంటలమధ్యా, పొగమధ్యా, దోబూచులాడుతూ ఉత్తరకొరియనుటాంకులతోనూ, కాల్బలాలతోనూ, దొంగచాటుగా కాల్పులు చేసేవారితోనూ యుద్ధంచేశారు. వీరిపై రోజల్లా కాల్పులుచేసిన ఫిరంగి వాహనాలను గుర్రాలు లాగినట్లు తెలుస్తున్నది,

జేజాన్ వదలడానికి ఉత్తరువు పొద్దుపూకే వేళ అందింది. బయటికి పోవడానికి అమెరికను బలాలకున్న ఒక్కమార్గానా ఉత్తర కొరియనులు మంటలు వేసి తుపాకులూ, మరి ఫిరంగులూ పేల్చారు.

టాంకుల దాడిని నిలపడానికి అమెరికనులు విశ్వప్రయత్నం చేశారు. నగరమంతా అంతు లేకుండా మండుతున్నదనీ, విమానాలూ, టాంకు విధ్వంసక శతఘ్నులూ కలిసి 11 టాంకులను నిర్మూలించిన వనీ వీరు చెప్పారు. ఎన్నిటాంకులు దాడిచేసినదీ తెలియదు.

ఈ దాడికొరకు ఉత్తర కొరియనులు మూడు రోజులనుంచీ ఆయత్తమవుతున్నారనీ, జేజాన్‌కు నైరుతి దిశగా 40 మైళ్ళ దూరానవున్న చోంగ్జూ ఉత్తర కొరియనుల వశమయిందనీ, ఇంతకుమించి దక్షిణంగా వారి ప్పటికి వశ్యలేదనీ కొరియాలోని పి. టి. ఐ. విలేఖరి చెబుతున్నాడు,

చోంగ్జూను 16 మైళ్లు పడమరగాఉన్న కుంజీమీజికూడ వారివశమయింది. అమెరికను విమానాలు పై రెండుచోట్లా బాంబులు వేసినవి. కుమిజీ నగరం పరశురామప్రీతి అయింది.

కేంద్రరంగంలో జేజాన్‌కు 45 మైళ్లు ఈశాన్యంగా పెద్దటాంకు, ఫిరంగిదళాలు ముంగ్ జుంగ్ వైపుగా నడుస్తున్నట్లు తెలిసింది. వీటిపైకి విమానాలు పంపబడినవి.

మధ్య ప్రాంతంలో కమ్యూనిస్టులు బలాలనూ, వాహనాలను కేంద్రీకరించి, 50 మైళ్ల దూరానగల అమెరికను సప్లయి కేంద్రమైన టేగూను భయం కలిగిస్తున్నారు.

ఈ రంగంలో ఉత్తర కొరియను బలాల ఆధిక్యత ఫలితంగా దక్షిణ కొరియను బలాలు కొద్దిగా వెనుకకు తగ్గినవట. పోహాంగ్ నుంచి అమెరికనుల మొదటి ఆశ్విక దళం వారు బయలుదేరిన ఉత్తర కొరియనులు సాగించే కొత్త దాడిని ప్రతిఘటించ వచ్చు. వీరు దక్షిణ కొరియను బలాలకు అత్యవసరమైన విశ్రాంతిని కూడా ఇవ్వవచ్చును.

కొరియా ఆగ్నేయ కోణంలో అమెరికను సైనిక, ఆయుధ బలాలు ఇంకా చేరుతున్నవి. వాతావరణోద్ధతి కాస్త తగ్గి నప్పటల్లా అమెరికను విమానాలు కమ్యూనిస్టుశ్రేణులపై బాంబులు వేస్తున్నవి. నేడు 20 దాడులు మాత్రమే జరిగినట్లు జనరల్ మెకార్థర్ ప్రకటించాడు.

సేవూల్‌కు 93 మైళ్లు దక్షిణంగా ఉన్న జేజాన్ నగరం, సేవూల్ పతనమైన అనంతరం దక్షిణ కొరియనుల తాత్కాలిక రాజధానిగా ఉన్నది. ఇక్కడ జులై 1 న జనరల్ మెకార్థర్ పురోగామి కార్యాలయం స్థాపించాడు. వారం రోజులనుండి ఇది కమ్యూనిస్టుల కిరంగులకు గురిఅవుతూ వచ్చింది. ఇది ముఖ్యమైన రైలు, రోడ్డుమార్గాలపై ఉన్నది. సాధారణ పరిస్థితులలో ఇక్కడి జనసంఖ్య 36 వేలు.

తగల బడిపోతున్న నగరంనుంచి కమ్యూనిస్టు బలాలు కొత్తదాడి సాగించగా కొత్త అమెరికను బలాలు జేజాన్‌కు తూర్పుగా ఉన్న సన్నని లోయలో ఆయత్తమై దాడి నెదుర్కొనడానికి నిశ్చయించినవి.

జేజాన్ నుండి తూర్పుగా కుంపాన్ జంక్షనుకు పోయే రహదారిని, రైలు మార్గాన్ని స్వాధీన పరచుకొనడానికి యుద్ధం జరుగుతూ ఉండినట్లు తెలియవచ్చింది.

కుంపాన్ ఇక్కడికి ఆగ్నేయంగా 50 మైళ్ళ దూరంలోనూ, అమెరికను సప్లయి కేంద్రమైన టేగూకు 30 మైళ్ళదూరంలో ఉన్నది. అందుచేత టేగూకుప్రమాదం సూచించ బడుచున్నది. టేగూకు 90 మైళ్ల దూరంలోఉన్న చోంగ్జూ కమ్యూనిస్టుల వశమైనది. చోంగ్జూ జేజాన్‌కు నైరృతిదిక్కుగా 40 మైళ్ళదూరంలోఉన్నది. టేగూకు మంచిరహదారులున్నవి.

కమ్యూనిస్టులు జేజాన్‌లోయను తప్పించి దక్షిణంగా పెద్దవలయంచుట్టి టేగూపైకినడుస్తారని భావించబడుచున్నది.



అయిదురంగాలలో యుద్ధం

టేగూకేంద్రంగా పెట్టుకొని అయిదు రంగాలలో ప్రస్తుతంయుద్ధం సాగుచున్నది. ఈ రంగాలు నైరృతిదిక్కునుంచి, ఈశాన్యానికి పరుచుకునిఉన్నవి. చోంగూ: ఇక్కడ ఉత్తరకొరియన్‌లను దక్షిణ కొరియనులు మాత్రమే ఎదిరిస్తున్నారు. టేజాన్: బలమైన ఉత్తరకొరియనుదళాలను దక్షిణ కొరియనులు నూతన అమెరికనుబలాల సహాయంతో ఎదుర్కొంటున్నారు. యోంగ్జూ: ఉత్తర దక్షిణాలుగా కదులుతున్న యీ రంగంలో అమెరికను దక్షిణ కొరియను బలాలు పోరుతున్నవి. తూర్పుతీరం: దీనివెంబడి ముందుకు వచ్చే కమ్యూనిస్టు బలాలను హోహాంగ్ తీరాన దగిన అమెరికను బలాలు ప్రతిఘటించుతున్నవి. హాంచాంగ్: ఇక్కడకూడా కదలిక ఉత్తర దక్షిణాలుగానే వున్నది. దక్షిణ కొరియనులు అమెరికనుల సహాయంతో కమ్యూనిస్టుల నెదిరించుతున్నారు.

జేజాన్ పునరాక్రమణ

గురువారంనాటి మధ్యాహ్నానికి జేజాన్‌ను ఉత్తరకొరియను సేనలు పూర్తిగా స్వాధీనపరచుకొన్నవనీ, ఈరంగంలోని అమెరికను, దక్షిణ కొరియను సైన్యాలు నిర్మూలించబడి అనేకమంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ, బుధవారంనాడు జేజాన్, కింపోల వద్ద జరిగిన విమాన యుద్ధాలలో అయిదు అమెరికను విమానాలు పడగొట్టబడినవనీ, వీటిలో సూపర్ ఫోర్ట్రెస్‌లుకూడా వున్నవనీ ఉత్తర కొరియా, ప్యోంగ్యాంగ్ రేడియో ప్రకటించింది,

రిరీ కమ్యూనిసుల వశం

జేజాన్‌కు నైరుతీ దిశగా 40 మైళ్లదూరాన ఉన్న రిరీ కమ్యూనిస్టుల వశమయిందనీ, విమాన దాడులు తప్పించుకొనడానికి ఉత్తరకొరియనులు సన్నరస్తాలు ఉపయోగిస్తున్నారనీ, తమజాడ తెలియకుండా దొంగకప్పలు (కొమ్ములు, రంపులు వగైరా) విరిగిన ఉపయోగిస్తున్నారనీ, విమానదాడులకు సరికాకుండా ఉండగలందులకు శరణార్థులు పోయే మార్గాలవెంట తమసేనలను నడిపిస్తున్నారనీ వాషింగ్టనులోని రక్షణ శాఖోద్యోగి ఒకడు తెలిపాడు.

అమెరికను విమానాల దాడులు

అమెరికను యుద్ధవిమానాలు 76 దాడులు బి-26 విమానాలు 12 దాడులూ చేసినఫలితంగా ఉత్తరకొరియనుల యుద్ధవిమానాలు 14, ఒక బాంబువిమానమూ నిర్మూలమైనట్లు టోక్యోలోని మకార్థర్ కార్యాలయం ప్రకటించింది.

జేజాన్ యుద్ధరంగంలోని కాంగ్యోంగ్, చోచివాన్ నగరాలద్వారగల రైల్వేకాల్వా నాలపై దాడి జరిగింది. సమీపంలోఉన్న అనేక వంతెనలు నిర్మూలించ బడినవి.

7 వ అమెరికను వాయుసేనకు చెందిన వాహక విమానాలు ఉత్తర కొరియాలోని విమానాశ్రయాలపై జరిపిన దాడులు విమానాలను కోల్పోయినవి. రెండు లు దెబ్బతిన్నవి. ఈ దాడులలో నౌలు ఫిరంగి పడవలనూ, శాన్యాంగ్ రసాయనిక కార్ఖానానూ, నూనె వాటాలను కొట్టినవి. తూర్పుతీరాన 4 రైలు ఇంజనులనూ, ట్రక్కులనూ, హాంగ్వాన్ వద్ద జలాశయాలనూ, 9 రైలు ఇంజనులనూ ధ్వంసంచేసినవి.

8 వ అమెరికను సేనకు చెందిన 18 మంది వైమానికులు అమెరికను ఫిరంగులకూ, యుద్ధ విమానాలకు "కళ్లు" గా ఉపయోగ పడుతూ రోజుకు 8 వేల మైళ్లు ప్రయాణం చేస్తున్నారు. వారికి నాయకుడు అంధోని రోజ్గా. దాదాపు ఈ 18 మందికూడా యుద్ధం చివరిమాశారట. యుద్ధ విమానాలకూ, బాంబర్లకూ లక్ష్యాలను చూపడం వీరిపని.

తూర్పుకోస్తాపట్నం యాంగ్టాక్‌పై సమితి సేనల పెద్ద దాడి

నౌకాఫిరంగి దళాల సహాయం

టోకియో, జులై 21: ఉత్తర కొరియన్ల అధీనమైవున్న తూర్పుకోస్తా పట్టణం యాంగ్టాక్ వద్ద సమితిబలాలు నేడు జయప్రదంగా పెద్దపెట్టున దాడి జరిపినట్లు అష్టమ సైన్య ప్రతినిధి ఒకడు తెలియ జేస్తున్నాడు. ఈ దాడిని దక్షిణ కొరియన్ దళాలు జరిపినవో, లేక అమెరికన్లే జరిపారో ఇతడు విడమర్చి చెప్పలేదు. యుద్ధనౌకల అండతోనూ, ఫిరంగి దళాల కాల్పులతోనూ ఈ దాడి జరిగింది.

ఉత్తరకొరియన్ల ప్రకటన: అమెరికా విమర్శ

వాషింగ్టన్, జులై 20: "హేయం; మోసం" అన్న మాటలతో అమెరికన్ విదేశాంగ శాఖవారు ఇంతవరకు తాము ఆక్రమించుకొన్న ప్రాంతంలో స్వతంత్రమైన ఎన్నికలు జరుపుతామని ఉత్తరకొరియన్‌లు చేసిన ప్రకటనలను విమర్శించారు.

ఉత్తర కొరియన్లకు 'వీత్నామ్' ప్రజాసమితి సందేశం

టోకియో, జులై 20: ఆసియాలో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని రూపుమాపి ఉత్తర కొరియన్ కమ్యూనిస్టులు విజయాన్ని చేపట్టవలెనని ప్రార్థిస్తున్నామని చెబుతూ వీత్నామ్ "ప్రజా సమితి" ఉత్తర కొరియన్ కమ్యూనిస్టులకు ప్రోత్సాహకరమైన సందేశం ఒకటి పంపింది.

సేవూల్ ప్రాంతంలో ఎన్నికలు

టోక్యో, జులై 20: సేవూల్ ప్రాంతానికి శాశ్వతి "ప్రజాసమితి" సెలకొల్పడానికై జులై 25 న ఎన్నికలు జరుగుతవని ప్యోంగ్యాంగ్ రేడియో ప్రకటించిందని నేడిక్కడ తెలిసింది.

ఎన్నికల ఏర్పాట్లు చేయడానికై తాత్కాలిక ప్రజాసమితివారు ఎన్నికల సంఘాన్ని నియమిస్తున్నారట.

ఇతరవిముక్త దక్షిణకొరియా ప్రాంతాలలో క్రమంగా ఎన్నికలు జరుగుతవట.

గెరిల్లాలను అరికట్టే యత్నాలు

కొరియా, జులై 21: 8 వ అమెరికన్ సేనకునాయకుడైన లె. జ. వాల్టన్ వాకర్, శత్రు గెరిల్లాలరహస్య ప్రవేశాన్ని అరికట్టడానికి తీవ్రమైనచర్యలు తీసుకొన్నట్లు నేడుజనరల్ మకార్థర్ ప్రకటించాడు.

ఇప్పటికీ గెరిల్లాల రహస్య ప్రవేశాలు చాలతగ్గినవట. త్వరలోపూర్తిగానిలిచి పోగలవట.

అమెరికను యుద్ధఖైదీ రేడియో ప్రసంగం

లండను, జులై 20: 24 వ అమెరికను డివిజనుకు చెందిన 21 వ రెజిమెంటులోని సార్జంట్ ఫ్లాయిడ్ ఏ. రాయి, 114 అమెరికను యుద్ధఖైదీల తరఫున రేడియోప్రసంగం చేస్తూ ఈ విధంగా అన్నాడట:

"మేము దక్షిణకొరియాలో అడుగుపెట్టగానే దక్షిణకొరియనులలో అధిక సంఖ్యాకులు ఉత్తర కొరియనులతోచేరి, స్వతంత్ర కొరియా స్థాపించగోరుతున్నారని మాకు తెలిసింది. వారు తమ ఆంతరంగిక విభేదాలు తామే పరిష్కరించుకోవాలన్న కోరిక స్పష్టం చేశారు. కొరియాలో ఇతరులు జోక్యం కలిగించుకొనడం వారి కెంతమాత్రం ఇష్టంలేదు. ఇతరుల జోక్యంవల్లనే కొరియా అనేక శతాబ్దాలపాటు కష్టాలపాలయిందనివారికి తెలుసు."

యుద్ధఖైదీలనుచాలాబాగా చూస్తున్నారనీ తమలో 81లో మంది పెద్దగాయాలకు ఆస్పత్రిలోచికిత్సపొందుతున్నారనీ, తీవ్రంగాగాయపడినఒకడు మరణించాడనీ రాయ్‌చెప్పాడు.

ప్యోంగ్యాంగ్‌లో 1200 మందితుతగాత్రులైనఅమెరికనులు చికిత్సపొందు తున్నారనీ. కొరియను ప్రజాసేనలు తమను బాగాచూస్తున్నట్లు, జులై 5 నఖైదీలుగాచిక్కినకాప్టెన్ న్యూజెంట్ సీనియర్ లెఫ్టినెంట్ సీర్జన్ అనేవారు చెప్పారనీ, టాస్ వార్తాసంస్థ తెలిపింది.

ఉత్తరకొరియా వ్యవసాయ మంత్రిప్రకటన

టోక్యో, జులై 20: ఉత్తరకొరియా ప్రభుత్వవ్యవసాయ శాఖామంత్రి పాక్‌మాన్ క్యూ చేసిన ఒకప్రకటనను నేడు ప్యోంగ్యాంగ్ రేడియోప్రసారం చేసింది.

"మనభవితవ్యం సంగమంగాలేదు. ప్రజాసేనలుముందుకు పోనివ్వకుండా అమెరికనులు గురాక్రమణయుద్ధం సాగించారు. రష్యాసేనలు ఉత్తరకొరియానుండి విముక్తంచేయగానే పరిపాలనలేకుండా భూములుస్వాధీనం చేసుకోబడి వుచితంగారైతులకు పంచబడినవి. ఈ కార్యక్రమం ఇకముందు దక్షిణకొరియాలో కూడా అమలుజరుగుతుంది. మనము అమెరికను సామ్రాజ్యవాదులనూ, సింగ్మన్‌రీని నిర్మూలిస్తేనేగాని స్వేచ్ఛాస్వాతంత్ర్యాలుండివుకనుక రైతులుయుద్ధాలు చేపట్టాలి" అనిపాక్ ప్రకటించాడు.

జేజాన్‌లో చిక్కుబడిన అమెరికను సేనాని మేజర్ జనరల్ విలియం డీన్

ప్రత్యేక సహాయ దళ వృథాన్వేషణ

కొరియా, జులై 21: 24 వ అమెరికను డివిజను నాయకుడైన మేజర్ జనరల్ విలియం డీన్ జాడ తెలియడంలేదు. ఆయన కొరకు అన్వేషించే అమెరికను ఆధారబలం నేటి ఉదయం దగ్గమవుతున్న జేజాన్ నగరాన్ని ప్రవేశించడానికి ప్రయత్నించింది. ఇది సాధ్యపడలేదని తెలుస్తున్నది.

ఆయనవద్ద ఉండే దుబాసి నేడు తెల్లవారకపూర్వం ఉత్తరకొరియను చక్రబంధం కుండా తప్పించుకొని నగరానికి తూర్పుగా ఉన్న అమెరికను సైన్యాలను కలుసుకోగలిగాడు. గురువారంనాడు జరిగిన భయంకరమైన యుద్ధంలో ఆయన ఇతర సైనికులతో సమంగా పోరాడాడనీ, ఉత్తరకొరియను టాంకులపై టాంకు విధ్వంసక ఫిరంగులను తానే కాల్పించాడనీ, క్షతగాత్రులను అవతలకు చేర వేయడానికి సహాయపడ్డాడనీ దుబాసి చెప్పాడు.

దూర ప్రాచ్యానికి అదనపు అమెరికను బలాలు

వాషింగ్టన్, జులై 20: అమెరికాలోని ఆరు సైనిక విభాగాలనుంచీ యుద్ధదళాలూ, సహాయదళాలూ దూరప్రాచ్యానికి కదలిపోవాలని ఉత్తరువుజారిగినట్లు అమెరికను సైనికశాఖ నేడు ప్రకటించింది.

ఈ ప్రకటననుబట్టి జనరల్ మకార్థర్‌కు భారీగాసహాయం పంపబడుతుందని ఊహించబడుతున్నది.

ఒక్కొక్కవిభాగంనుంచి కనీసం రెండేసి దళాలు పంపబడుతవని భావించుచ్చునని ఒక సైనికాధికారి అన్నాడు.

నౌకాశాఖకూడా రిజర్వువిమానాలకు పిలుపిచ్చింది. ఎన్ని విమానదళాలు వళ్ళనున్నదీ తెలియదు.

దేశభద్రత నిమిత్తం అమెరికన్ ఉద్యోగులను బర్తరఫ్‌చేసే అధికారం

దిగువశాసన సభామోదం

వాషింగ్టన్, జులై 20: దేశభద్రతకోసం అని ఏప్రభుత్వోద్యోగినైనా అవసరమని తోచిన వెంటనే బర్తరఫు చేయడానికి కొన్ని ప్రధాన ప్రభుత్వ శాఖాధిపతులకు సంపూర్ణాధికారం ఇస్తూ దిగువసభ ఒక బిల్లును ఆమోదించింది. ఈబిల్లును సెనేట్ తాలూకు మిలిటరి వ్యవహార పరిశీలక సంఘం గూడా ఈవేళ ఆమోదించింది.

యుద్ధంనచ్చిన మరుక్షణమే నిర్బంధ సైనిక సమీకరణ పారిశ్రామికోత్పత్తిపై సంపూర్ణ అజమాయిషీ అధికారం ప్రభుత్వానికి హస్తగతమయేలాను డెమాక్రెట్ సభ్యుడు రాబర్ట్ జోన్సు దిగువసభలో ఈ వేళ ఒక తీర్మానం ప్రతిపాదించాడు.

నియోజకవర్గాలు: ఓటింగు విధానము

మదరాసు అసెంబ్లీలో చర్చకు అవకాశము

మదరాసు, జులై 21: క్రొత్త శాసన సభలకు ఎన్నికలు జరుపుటకు నియోజక వర్గములు నిర్ణయించి, ఓటింగు విధానం సూచించుటకు ఇండియా ప్రభుత్వం వారు నియమించిన కమిషనరు సేనుగారు స్థిరమగు నిర్ణయములు చేయులోపున మదరాసు శాసన సభ్యులు తమ అభిప్రాయములు తెలియజేయుటకు గాను, ఆగస్టులో జరుగు శాసన సభయందు చర్చకు అవకాశ మివ్వబడునని, సభానాయకుడు గౌ॥ బి. గోపాల రెడ్డిగారు నేడు విలేఖరులకు తెలిపిరి. ఏక సభ్య నియోజక వర్గములుండాలా షెడ్యూల్డు తరగతులకు సమిష్టి నియోజక వర్గాలుండాలా వివిధ పక్షముల అభ్యర్థుల వ్యత్యాసం తెలుపుటకు రంగు పెట్టెలుండాలా లేక ఓటింగు పేపరుపై అవు పక్షి మున్నగు చిహ్నాలు వేరు వేరుగనుండాలా మున్నగు విషయముల గూర్చి ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయం తెల్పుట మంచి దేనని వారనిరి. కాని ప్రస్తుతానికి ఏర్పాటు లన్నియు ఇండియా ప్రభుత్వం వారు సూచించిన ప్రకారమే చేయుచున్నామనిరి. ఓటరుల జాబితాలు, డిలిమిటేషను నివేదిక కమిషనరుకి త్వరలో పంపబడుననిరి.

నిమ్న జాతులకు శివషణ్ముఖం పెళ్లె సలహా

మదరాసు అసెంబ్లీ స్పీకరు జె. శివషణ్ముఖం పిళ్ళెగారు, 20 తేదీలాంగు గార్డెన్సులోజరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు, వెనుకబడియున్న జాతులవారు కొందరు స్వార్థపరుల మాటలువిని ప్రభుత్వానికి ప్రతికూల ప్రచారంలో దిగరాదని ప్రభుత్వం తమకు చేస్తున్న మేలు గమనించి సహాయం చేయాలని సూచించిరి. ఇరువురు హరిజనయువతులు బి. ఎ ఆనర్సు ఎల్. ఎల్. బి. పరీక్షలు ప్యాసయినందున వారిని అభినందించుటకు యీ సభ జరిగెను. ఎం. భక్తవత్సలంగారు అధ్యక్షత వహించిరి.

బి. ఎం. లక్ష్మీపతిగారు

వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు బి. ఎం. లక్ష్మీపతిగారు, ఫెర్టిలైజరుస్ట్రాక్టరు సంస్థవారి ఆహ్వానంపై పక్షం దినములు ఇంగ్లాండులో సంచారం చేయ ఆదివారంనాడున పోవుచున్నారు. ప్రతి రాష్ట్రం నుండి ఒక వ్యవసాయోద్యోగి ఆహ్వానించబడెను.

నాటకాలపై వినోదాల పన్ను

నాటక సంఘాలు రాష్ట్రంలో తగ్గిపోయినందునను, సినీమాల పోటీవల్ల నాటకశాలలు అడుగంటుచున్నందున, వానికి ప్రోత్సాహమొసంగుటకుగాను, నాటక ప్రదర్శనాలపై వినోదాల పన్ను తొలగించుటగూర్చి ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారు. నాటకాల వల్ల నిరుడు రెండు మూడు లక్షల వరకు పన్నులయినవని తెలియుచున్నది.

హైదరాబాదులో "పంటల పోటీ స్కీము"

నిజాంబాదు, జులై 20: వ్యవసాయదారులు అధికంగాపంటలు పండించుటానికి ప్రోత్సహించటానికై హైద్రాబాదు ప్రభుత్వం 'పంటలపోటీస్కీము' నొకదానిని ప్రవేశపెట్టడానికి నిశ్చయించింది.

ఎకరానికి అత్యధికంగా పండించేరైతుకు బహుమానమివ్వడానికి ఈ స్కీముసంకల్పింపబడింది.

రాజాజీ తిరుమలకు రావటానికి పెట్టిన షరతు

తిరుపతి, జులై 21: కేంద్రప్రభుత్వ మంత్రి సి. రాజగోపాలాచారి గారు తిరుమలలో ఒక అందమైన నందవనమును ప్రారంభించే అవకాశం తనకిస్తే తప్పక వస్తానని, మరే ఇతర కార్యక్రమానికి తాను రాదలచలేదనీ తిరుమల, తిరుపతి దేవస్థాన సంఘాధ్యక్షుడు కె. వెంకట స్వామి నాయుడు గారికి తెలిపినట్లు తెలిసింది.

బాలాజీహుండీ వేలంవల్ల లక్షరూ.లపై ఆదాయం

తిరుపతి, జులై 21: జూన్ 30 తో అంతమైనగతి మూడు నెలలకు బాలజీ పవిత్రహుండీలోనివండి బంగారాలను వేలం వేయగా 1, 22, 193 రూ. లభనంవచ్చినట్లు తిరుపతి దేవస్థాన కమిషనరు తెలుపుతున్నారు.

బస్సు రవాణా విచారణ సంఘం

ఇండియా ప్రభుత్వంవారు నియమించిన బస్సు రవాణా విచారణ సంఘంవారు మదరాసునకు యీ నెల 27,28 తేదీలలో రానున్నారు. మదరాసు ట్రాన్సుపోర్టేషను ఆఫీసరు సాక్ష్యమొసంగును.

మదరాసు ప్రభుత్వంవారు పెద్దబస్సులకు అనగా 22 సీట్లకుపైన గలవాటికి పన్నురేటు యించుక తగ్గించి, సీట్లు ఎక్కువచేయుటకు ప్రోత్సాహమొసంగదలంచుచున్నారు. ఇట్టి విషయాలాలోచించుటకు బస్సు రవాణా సలహా సంఘాన్ని పునరుద్ధరింపదలచిరి.

జగన్నాథ రథోత్సవంలో జరిగిన సంఘర్షణ

సాధువులపైన, పోలీసులపైన కేసులు

కటకము, జులై 20: జగన్నాథ రథోత్సవ సందర్భమున జరిగిన సంఘర్షణ సందర్భమున ఒరిస్సా ప్రభుత్వమువారు రెండు క్రిమినల్ కేసులు పెట్టిరి. ఒకటి సాధువులపైన, రెండవది కొంతమంది పోలీసులపైన, ప్రజలలో కొందరిపైన, కేసుల విషయమై దర్యాప్తు జరుగుచున్నదని జిల్లా మేజస్ట్రేటు న్యాయవిచారణ సలుపుచున్నాడని ప్రభుత్వ ప్రకటనయొకటి తెలుపుచున్నది. సాధులకను పోలీసులకును రథోత్సవసమయమున జరిగిన కొట్లాటలో రెండువందలపైగా గాయపడిరి. 191 మంది సాధులు 14 గురుపోలీసులు ఆసుపత్రిలో చేర్చుకొనబడిరి. అధికారులలెక్కల ననుసరించి 20 మంది సాధులకు తీవ్రగాయములు తగిలెనని, కానివారిలో నెవ్వరికిని ప్రాణాపాయము లేదని తెలియుచున్నది. ఒకపోలీసు కానిస్టేబిలుకు తలమీద బాలా తీవ్రమైన గాయము తగిలెను. 175 మంది సాధులు యింకను ఆసుపత్రిలో నున్నారు. దాదాపు 20 మంది పోలీసులు పోలీసుకస్టడీలోనున్నారు.

ఈ కొట్లాటవిషయమై బహిరంగవిచారణ జరుపవలెనని పూరీన్యాయవాద సంఘమువారు ఒక తీర్మానముగావించియున్నారు. ఇట్టి విచారణ జరుపవలెనని వారు భారతప్రధానికి రాష్ట్రప్రధానికి తంతివార్తలు పంపియున్నారు. నాగుపులపక్షమున ఒక రాయబారవర్గము యిదివరకే రాష్ట్రగవర్నరును హోంశాఖమంత్రిని కలిసికొని తమ కష్టనష్టములను తెలుపుకొనిరి.

ఇండోనీషియా సైన్యంలోని అంబోనీస్ సైనికులు

దక్షిణ మొలుకాస్ పక్షానికి తిరిగారట

హేగ్, జులై 20: ఇండోనేషియన్ ఫెడరల్ సైన్యంలోని అంబోనీస్ సైనికులు దక్షిణ మొలుకాస్ రిపబ్లిక్ పక్షంవైపుకు తిరిగిపోయినారని తెలుస్తున్నది. హాలెండులోని దక్షిణ మొలుకా ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, క్షతగాత్రులకు పరిచర్యలు చేయటానికి రెడ్‌క్రాసు దళాలను పంపవలసిందిగా కోరుతూ తనకు కేబిల్ వచ్చిందనీ, తాను ఆప్రకారం వివిధ రెడ్‌క్రాస్ సంస్థలకు విజ్ఞప్తులు పంపానని చెప్పాడు.

ఢిల్లీలో కాశ్మీర్ సమస్యపై చర్చలు

1-వ పేజీ తరువాయి

పండిత్ నెహ్రూ, లియాఖతాలీ, సర్. ఓవెన్ డిక్సన్‌గారలు, యివాళటి సమావేశం గురించి, సంయుక్తంగా యీ ప్రకటన చేశారు.

"భారతప్రధాని, పాకిస్థాన్ ప్రధాని, కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్‌గారలు, యీ సాయంకాలం 4 గంటలకు ప్రభుత్వ భవనంలో సమావేశమై కాశ్మీర్ సమస్యపై చర్చజరిపారు. సమావేశం 6-30 గం॥ లకు వాయిదాపడింది. తిరిగి రేపు ఉదయం 10 గంటలకు సమావేశమవుతారు"

భారతవిదేశాంగ వ్యవహారశాఖ ఉపసంఘం, సాయంకాలం ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ గృహంలో సమావేశమైనారు. కాశ్మీర్ మధ్యవర్తికి, పాకిస్థాన్ ప్రధానికి, తనకు, ఇవాళటిసమావేశంలోజరిగిన చర్చవైపాన్ని, నెహ్రూ ఈ ఉపసంఘంవారికి తెలియజేశారు.

నిర్ణీతచర్చనీయాంశాలేవీలేవు

గతసంవత్సరా రంభంలో, కాశ్మీర్‌లో యుద్ధవిరమణజరిగినతరువాత, యిలాగాభారత పాకిస్థాను ప్రధానమంత్రులతో, రౌండుటేబిల్ సమావేశాన్ని ఏర్పాటుచేసి, ఉభయ

అ మ్మ కము

తెలుగు, ఇంగ్లీషు బార్డర్లు. గ్రేట్ పైమరు, ఇంగ్లీషు బాడీ పైపులు. హెడింగు పైపులు నాణ్యమైన లోహములో మావద్ద సరసమైన ధరలకు లభించును.

గోపాలకృష్ణా బ్రైస్ హౌండ్రీ.
6. వండారం వీధి. పరకువాకం. మద్రాసు 7.

టెండరు

"విజయవాడ-రాజమండ్రి-సామల్‌కోట ఎక్స్‌టెన్షన్సు స్కీము-విజయవాడ పవర్ హౌస్ ఎక్స్‌టెన్షన్సు-పల్లముగావున్న కూలింగ్ పాండ్‌వద్ద 4,5 కెపిసులకు ఒకపంపు హౌస్ కట్టుట" అని సూపర్‌స్క్రయిబ్ చేసి సీలు వేసిన టెండర్లున్ను, సక్షన్, స్ప్రే పంపులు అమర్చుటకు ఒక పంపుహౌసు కట్టుటకు టెండరుదారుల పేర్లున్ను, విజయవాడ, ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్ (నార్తు) సూపరింటెండింగ్ యింజనీరుగారి చేవ్రాలు ఆఫీసునందు 9-8-50 సా.3 గం.ల వరకు తీసుకొనబడును.

2. ప్లానులు షెడ్యూల్సు వగైరాలతో సహా స్పెసిఫికేషన్ నం. సి. 453 కాపీలు, ఒక్కొక స్పెసిఫికేషనుకు రు 5/- లున్ను, అమ్మకముపన్ను రు 0-1-3 లున్ను చెల్లించి విజయవాడ, ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (నార్తు) సూపరింటెండింగ్ యింజనీరు నుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

5. డిపార్టు మెంటల్ ఫారములో గడువునాడు దాఖలుచేయని టెండర్లు నిరాకరింపబడును.

ఎల్. ఏకాంబరం
సూపరింటెండింగ్ యింజనీర్,
ట్రాన్సుమిషన్ లైన్‌కన్‌స్ట్రక్షన్ (నార్తు)
14-7-50. విజయవాడ.

నోటీసు

నెల్లూరు అడిషనల్ సబ్ జడ్జి కోర్టులో 1950 సం॥ అసలు దావా నెం. 88 రు.
వాది: ది భారతి లక్ష్మి బ్యాంక్ లిమిటెడ్,
ప్రతివాదులు: 2 సర్వేపల్లి వెంకటసుబ్బయ్య
7 సర్వేపల్లి నరశింహారావు వగైరా.
ఈదగాలి, నెల్లూరు తాలూకా.

ప్రతివాదులవలన రు 4566-2-3 లు రాబట్టు కొనుటకు వాది తెచ్చియున్న యీ దావా 2—8—1950 తేదికి 2,7 ప్రతివాదులకు నోటీసు నిమిత్తము వాయిదా వేసియున్నది. సదరు తేదిన ఉ॥ 11 గంటలకు కోర్టువారికి సదరు ప్రతివాదులు తమకు గల ఆక్షేపణలు తెలుపుకొననియెడల, ఈ దావా వారి పరోక్షములో తీర్మానించబడును.

మేనకూరు ఆదిశేషారెడ్డి,
17-7-50. వాది అడ్వకేటు, నెల్లూరు.

టెండరు

యాత్రికులు
మద్రాసు పోర్టు ట్రస్టు

మాంసాహార పద్ధతిమీద నం. 5 గేటువద్ద రిఫ్రెషుమెంటు స్టాలు అద్దెకు తీసుకొనుటకుగాను సీలు వేసిన టెండర్లు 31—7—50 తేది పగలు 12 గంటలవరకు దిగువ సంతకముదారుచే తీసుకొనబడును. ట్రస్టు వారి ట్రాఫిక్ మేనేజరు నుండి స్వయముగ టెండరు పరతులు తెలిసికొనవచ్చును.

ఎం. ఎస్. వెంకటరామన్,
ఆక్షింసు చేర్మన్, మద్రాసు పోర్టు ట్రస్టు.
20 జూలై 1950.

టెండరు

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ.

విజయవాడలో బందరు కాలువ ఎడమవైపు వద్దున (1/2, 1/3 మధ్య) గవర్నమెంటువారిచే యీ బ్యాంకుకు అద్దెకు యివ్వబడిన 4 ప్లాట్లు స్థలములో, ఈబ్యాంకుకు మేడతోసహా ఒక బిల్డింగు కట్టుటకు సీలు వేసిన కవర్లలో టెండర్లు 2—8—50 తేది సాయంత్రము 5 గంటలవరకు తీసుకొనబడును.

రు. 15/-లు చెల్లించి, విజయవాడలోని విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ కార్యకర్తరీనుండి టెండరు పరతులు, స్పెసిఫికేషనులు, ప్లాను పొందవచ్చును.

ఇండియన్ కంపెనీస్ ఆక్టుక్రింద రిజిస్టరు కాబడి తమ సిబ్బందిలో అర్హతగల ఇంజనీర్లు కలిగియుండి, కట్టడపుపనిలో మంచి అనుభవమున్న ఫిరములు మాత్రమే టెండర్లు పంపవలెను.

ఈ బ్యాంకులో ధరావతు సొమ్ముక్రింద రు. 5,000/-లు కట్టి సదరు చిలాసు టెండర్లతో జతపరిచి పంపవలెను.

పని విలువ సుమారు రు 1,20,000/-లు.

ఇ. బి. వి. రాఘవయ్య,
ప్రెసిడెంటు, 16-7-50.



వ[illegible] ఇండ్లద్దెల [illegible]లు చట్టం

రూ 15 అద్దె ఇండ్లకుగూడా వర్తింపజేయుట

మదరాసు, జులై 20: మదరాసు ప్రభుత్వం వారు నిన్న ప్రకటించిన ఇండ్లద్దెల కంట్రోలు చట్ట సవరణ బిల్లునందు రూ 15 అద్దె గల యిండ్లుకూడ కంట్రోలరు అధికారము క్రిందికి వచ్చునట్లు, అది ఖాళీ అయినచో కంట్రోలరుకి తెలుప వలెననియు నిర్ణయించబడెను. అద్దెలకున్న వారికనుకూలంగా అనేక మార్పులు చేయుచు 1949 చట్టము సవరింపబడినది. ప్రాత చట్టము 1950 సెప్టంబరుతో అంతమగును. అది మరొక ఏడాదివరకు అమలు ఐందుండునట్లు వేరొక సవరణ చట్టము ప్రకటించబడెను. యీ రెండును శాసన సభలో ప్రవేశ పెట్టబడును.

క్రొత్త చట్టములో యింకో మార్పుగలదు. యింటి యజమాని అద్దెకున్న వారికి విధిగ రశీదు యివ్వవలెను. కారణం లేకుండా రశీదు నిరాకరించినచో రెండు నెలల అద్దెమేరకు జరిమానా విధించబడును.

క్రొత్తగ యిల్లుకొన్న యజమాని అందున్న అద్దెకున్న వారిని వెడలిపొమ్మని కంట్రోలరు వద్ద దరఖాస్తు పెట్టుటకు కొన్ని తరువాత ఏడాదివరకు వ్యవధి యుండాలి.

అద్దెకున్న వారిని హింస పెట్టి తరిమివేయుటకై కొందరుస్వంతదారులు నీరు, దీపం సౌకర్యాలు తగ్గించుచుందురు కావున, అట్టి కేసులు విచారించులోపునే వాటిని పునరుద్ధరించుటకు అవకాశ మేర్పరుచబడెను.

మొదటి చట్టం 1945 సెప్టంబరుతో కాలదోషంపట్టినదని కోర్టుతీర్పు చెప్పబడి నందున క్రొత్తచట్టములు చేయబడెను. అందుగల లోపములను సవరించుచు యిపుడీసవరణచట్టము చేయుచున్నారు. మొట్టమొదలు యీ చట్టం 1946 అక్టోబరునుండి అమలునకువచ్చెనుదానినిఅమలు జరుపునపుడు కొన్నిలోపములుఅగుపడెను. అవన్నీ సరిదిద్దుటకు ఒకసవరణ చట్టంశాసనసభలో జాయింటుసెలక్టు కమిటీ వారువిచారించిరి. వారి నివేదిక చర్చించులో పునఅసలుచట్టం 1948 సెప్టంబరుతో అంతమయినట్లు కోర్టుతీర్పులువచ్చినవి. అందుచే 1946 చట్టాన్ని అత్యావసరంగా 1949 లో శాసనసభ ఆమోదించి అమలుజరిపినది. వెనుకటి జాయింటుకమిటీసూచనలప్రకారందాన్ని సమగ్రంగా సవరించుటకు యీచట్టంయిపుడు గావింపబడు చున్నదని కారణోద్దేశములందు తెలుపబడెను.

మార్పుల వివరము

ప్రాతచట్టం ప్రకారంచట్టంగ్రామసీమలకు వర్తింపచేయాలన్నచో (మునిసిపాలిటీలుకాని చోట్లు)చట్టం అంతా అమలుజరపాలి. కొన్ని కౌజులు మాత్రమే గ్రామాలకు వర్తించునట్లు చేయుటకు,వీలుగా 2వ క్లాజుసవరింప బడినది.

ఇల్లుఖాళీ అగుట ఆనుమానుటకు నిర్వచనంలో ప్రభుత్వంవారు రిక్విజిషనుచేసి విడిచినవి కూడా చేరునట్లు 4వ క్లాజు సవరింప బడినది. ఇదివరకు భూస్వామి ఖాళీ చేసినవి, అద్దెవాడు ఖాళీ చేసినవి మాత్రమే చేరినవి.

అద్దెవారు యిల్లు ఖాళీచేసియు, తమ బదులు యింకొకరిని అందుంచుటచే అది ఖాళీ అయినట్లెంచ వీలులేదని కొప్పి, యిండ్లయజమానులు కంట్రోలరుకి ఖాళీ సంగతి తెలుపుటలేదు. అట్లా చేయవీలులేకుండ 3 (2) సెక్షను చేర్చబడినది. యజమాని ఖాళీ సంగతి తెలిపియు వెంటనే తాను చేరుటో యింకొక అద్దె వానిని చేర్చుటో జరుగుచున్నది. అట్టిది నిరోధించబడెను, ఖాళీయిళ్లు దరఖాస్తు దారులకు యిచ్చినపుడు చేరవలసిన గడువు వారంనుండి 10 రోజులవరకు పెంచబడినది.

ప్రభుత్వంవారు అద్దెకు తీసుకున్న యిండ్ల విషయం పరతుల విషయం పేచీవచ్చినచో సిటీ సివిలుకోర్టు లేక సబుజడ్జీకోర్టు పరిష్కరించాలి. ఇంటి యజమానికి తెలియకుండా యిండ్ల కట్టడములు మార్పు చేయరాదు. దిగడం ఆలశ్యమునయినచో దిగబోయె ఆసామీ అద్దె నష్టం భరించాలి.

భూస్వామికి ఒకటి మించిన యిళ్లు ఒకే పూరులో నున్నచో, ఒక దానిలో తానుండి, మిగిలినవి విధిగా అద్దెకివ్వవలెనని చట్టం శాసించును.

పాస్కు లేకుండా యింట్లో నివశించువారిని ప్రభుత్వంవారు నివిలుకోర్టు కేసు ద్వారా అక్కడలేకుండా వెంటనే తరిమివేయుటకు 8(8) సెక్షను చేర్చబడినది.

రూ 15 యిండ్లు

ఇపుడున్న చట్టం ప్రకారం రూ 30 పైబడిన అద్దెగల యిండ్లు, ఖాళీ అయినపుడే కంట్రోలరుకు తెలుపాలని నియమంగలదు. ఇందువల్ల తక్కువ జీతాలు గల ప్రభుత్వోద్యోగులకు యిండ్లు దొరుకుట కష్టంగానుంది, అందుచే రూ 15పై బడిన అద్దెగల యిండ్లన్నింటి విషయంలో ఖాళీ కాగానే తెలపాలని 3(9) సెక్షను చేర్చబడినది.

అద్దెకిచ్చిన దస్తీగం తగ్గించినా, సౌకర్యాలు తగ్గించినా అద్దె తగ్గించుటకు వీలుగా 5వ క్లాజు (2) సవరించబడినది.

ఇండ్ల యజమానులు ఒకనెలకు బదులు రెండునెలల అద్దె అడ్వాన్సుగా గైకొనవచ్చును. న్యాయమగు అద్దె నిర్ణయింపబడినాక అంతకుముందు చెల్లించిన అదనపు అద్దె ఏడాదిలోపల మొత్తం వారామాత్రమే వాపసు కోరవచ్చును.

అద్దె చెల్లించుటలో ఆలస్యం కాక ఏపొరపాటువల్లనైనా, అనివార్యమయిన కారణముల వల్లనైనా ఆలస్యమయినచో కంట్రోలరు అద్దెవానిని తొలగించాలని చట్టంలో గలదు.

ఆంధ్రనాటకకళా[illegible] పరిషత్కార్యవర్గ[illegible]

విజయవాడనుండి "నాట్యకళ" మాసపత్రిక ప్రచురణ

విజయవాడ, జులై 18: ఆంధ్రనాటకకళాపరిషత్తు కార్యవర్గమునకు ఈక్రిందివారిని నియమించినట్లు కార్యదర్శి తెలుపుచున్నారు. అధ్యక్షుడు రాజారంగయ్యప్పారావు, ఉపాధ్యక్షులు: స్థానం నరసింహారావు, కొజ వెంకటరామయ్య; కార్యదర్శులు పసల సూర్యచంద్రరావు, కోటగిరి పార్థసారథి, వేమూరి ఆంజనేయశర్మ; 25 గురు సభ్యులు.

విజయవాడనుండి పరిషత్తు తరపున "నాట్యకళ" అను మాసపత్రికను రంగయ్యప్పారావు, రావూరి సత్యనారాయణరావు, వేమూరి ఆంజనేయశర్మల సంపాదకత్వమున నడుపుటకు ప్రభుత్వమునుమతించినదట. అగస్టు 15 వాడు ప్రథమసంచిక వెలువరించుటకు ప్రయత్నము జరుగుచున్నదని ఆంజనేయశర్మగారు తెల్పిరి. (స్వ. వి.)

విజయవాడలో "సాహిత్యగోష్ఠి" స్థాపన

విజయవాడ, జులై 18: విజయవాడలో ప్రతివారము సాహిత్యచర్చలను, కావ్యగానములను జరుపుటకు ఒక "గోష్ఠి" ఏర్పాటయినది. ప్రథమగోష్ఠికి విశ్వనాథ సత్యనారాయణ, కొటూరి వెంకటేశ్వరరావు, వేమూరి ఆంజనేయశర్మ చింతలపూడి పూర్ణచంద్రరావు గార్లు కొందరుసాహిత్యాభిమానులు హాజరయిరి. విశ్వనాథ సత్యనారాయణగారు తమ రామాయణ కల్పవృక్షము నుండి వాలి దుందుభుల యుద్ధమును గానముచేసిరి. గూడూరి నమశ్శివాయగారు చక్కటి పానీయములనిచ్చి, వందనము లర్పించిరి. (స్వ. వి)

విజయవాడ ఎస్. కె.వి. వి. హైస్కూలు భవననిర్మాణ విరాళాలు

విజయవాడ, జులై 18: విజయవాడ గాంధీనగరములో యస్. కె. వి. వి. హైస్కూలు నిర్మాణమునకు ఉదారులు ధనసహాయము చేయవలెనని గోరుచూ, స్కూలు కమిటి కార్యదర్శి పచ్చిపులుసు వెంకట సుబ్బారావుగారు విజ్ఞప్తి చేయుచున్నారు. ఈస్కూలుకు విద్యాశాఖ డైరెక్టరు సదాశివరెడ్డిగారు శంకుస్థాపన జేసిరి. కాని ఇంతివరకును వాగ్దానములుచేసిన వారినుండిగాని, మరి ఇతరులనుండిగాని ధనసహాయము లభింపలేదనీ, ఈప్రాంతములలో స్కూలు అవశ్యకత అందరకు తెలిసిన దేననీ, కాన త్వరలో భవననిర్మాణము చేసి, పిల్లల చదువుకు దోహదము చేయుట కలిగినవారి ధర్మమని సుబ్బారావుగారు విజ్ఞాపన చేసిరి. స్వ. వి.

[illegible]త్మికుల దుర్భర పరిస్థితులు

ధరలనరికట్టుటో, జీతములను పెంచుటో జరగాలని విజయవాడలో తీర్మానం

విజయవాడ, జులై 18: పెరిగిపోవుచున్న ధరల కనుసుణముగా జీతి భిత్యముల నభివృద్ధి చేయకుండుట వలన జీవనము దుర్భర మగుచున్నదనియు, తక్షణమే ధరల నరికట్టుటో లేక జీతి భిత్యములను పెంచుటో జరుగవలెననియు ప్రభుత్వమును కోరుచూ ఇండియన్ పోస్టు మెన్ - లోవర్ గ్రేడ్ స్టాఫ్ యూనియన్ ప్రాంతీయ శాఖవారు మొన్న విజయవాడలో పి. సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతక్రింది సమావేశమై తీర్మానించిరి.

యూనియన్ కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు వార్షిక నివేదికలు చదివి. వివిధ జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులకు స్వాగతము దెల్పెను. జె. పి. మల్లికార్జునరావు, రామమోహనరావు, పి. గంగరాజు, షేక్ ఇస్మాయిల్ జి. వెంకయ్యగార్లు, సభ్యులనుభవించుచున్న కష్టనిష్ఠురములను గురించి ప్రసంగించిరి. పనిలోనికి తీసికొనునప్పుడే సరియైన జాగరూకతను వహింపవలెను గాని తీసికొనిన తరువాత పనికిరాదను నెపముతో తీసివేయుట కూడదని ప్రభుత్వమును వీరు కోరిరి,

ఈ క్రిందివారిని కార్యవర్గమున కెన్నుకొనిరి:- అధ్యక్షుడు. కె. అర్. కె. శాస్త్రి ఉపాధ్యక్షుడు: యల్. యస్. సింగు; కార్యదర్శులు: పి. సుబ్బారావు, జి. వెంకయ్య, డి. వంకటేశ్వరరావు; కోశాధికారి: షేక్ సిలార్; ఆడిటర్: కూనపరెడ్డి దుర్గారావు; సభ్యులు: షేక్ ఇస్మాయిల్. పి. రామకృష్ణయ్య, పి. శేషయ్య, కొక్కర దుర్గారావు, పి. సత్యానందం, కె. రామయ్య, యం. జీవరత్నం. (స్వ. వి.)

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై ఆరోపణ

నిందితుడు నిర్దోషి అని తీర్పు

తిరుపతి, జులై 19: లోగడ ఈ వూళ్ళో పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వుండిన ఎల్. గోవిందరెడ్డిగారిపై తిరుచానూరుగ్రామ కాంగ్రెసు అధ్యక్షుడు పి. శ్యాంగారంగారు పెట్టిన కేసును స్థానిక ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు విచారించి, నిందితుడు నిర్దోషి అని తీర్పు చెప్పారు.

నిందితుడు, 49.ఫిబ్రవరి 1-న తనను బైదు చేసి, చేతులతో మెడమీద కొట్టాడనీ,బూటు కాళ్ళతో తన్నాడనీ, తనను కాంగ్రెసు సంస్థను, మంత్రులను చాలా హీనపరుస్తూ మాట్లాడాడనీ ఫిర్యాదు, మేజిస్ట్రేటుగారు తీర్పులో ముద్దాయిలపై ఆరోపించిన నేరం ఋజువు కాలేదన్నారు. వాదితరపున టి. ఇ. రాజగోపాలాచారి, నిందితుని తరపున ఎ. రంగనాథ మొదలియార్ గార్లు వాదించారు.

శతచండీయాగం

తిరుపతి, జులై 18: శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారు ఇక్కడ ఈ నెల 24 నుంచి 28 వరకూ శతచండీయాగం జరుపనున్నారు., దేశాన్ని పీడిస్తున్న యీతిబాధల నివారణార్థమే ఈ యాగం సంకల్పించామనీ, ఆస్తిక భక్తులంతా యాగము జరుపుటకు ద్రవ్యసహాయముచేసి తోడ్పడవలెననిస్వాముల వారు కోరుతున్నారు.

"బలవంతములేనిదే ఏపనీ సాగదు"

హోంగార్డుదళ నిర్మాణవిషయంలో మంత్రి సంజీవరెడ్డిగారి అభిప్రాయం

నెల్లూరు, జులై 18: మద్రాసుప్రభుత్వ మద్యపాన నిషేధశాఖామంత్రి నీలంసంజీవరెడ్డిగారు నిన్నటికలకత్తా మెయిలులో రాజమండ్రి వెళ్లుచుండగా స్థానికపౌరులు వారికి, స్వాగతమొసంగిరి. వునికిలి రామయ్య, గోరింట జగపతిరాజుగార్లు మంత్రిగారికి హారములు వేసి గౌరవించిరి.

మద్యపాననిషేధమెట్టు అమలుజరుగుచున్నదని ప్రశ్నించగా గ్రామాదులలో బాగున్నదని, పట్టణములలోనే అక్కడక్కడయింకనూ, దొంగతనముగా తయారుచేయుచున్నారని, అదికూడా త్వరలోనే అంతమొందగలదని సమాధానమిచ్చిరి.

కమ్యూనిస్టు ఉపద్రవమెట్లున్నదని అడుగగా ఆవిషయము ప్రజలే తెల్పవలెననిరి. స్థానిక పోలీసు సబిన్‌స్పెక్టరు యిక్కడిపరిస్థితులను తెల్పిరి. హోంగార్డుదళముల విషయంలో కొంతబలవంతము జరుగుచున్నదని మంత్రిగారికి తెల్పగా బలవంతములేనిదే యేపనీసాగదనిరి. కమ్యూనిస్టుదౌర్జన్యము చాలా భాగం తగ్గినదని మంత్రిగారభిప్రాయ పడిరి.

మొదటిపంటధాన్యము తరుగుజిల్లాల కెగుమతి చేయుట నిషేధింపబడినదని మరొకప్రశ్నకు సమాధానమిచ్చిరి.

అసాంఘికముగా రైసుమిల్లు కంట్రాక్టరు గోరింటజగపతిరామరాజుగారు, ధాన్యసేకరణ అధికారులు చాలా అన్యాయములు చేయుచున్నారని, పరుకులేనిదే వయ్యిబస్తాలు సేకరించినట్లు లెక్కలలో వ్రాయుచున్నారని, మిల్లుయజమానులు బాధపడుచున్నట్లు తెలిపిరి.

అనంతరం ప్రతిమిల్లునకు కొంతధాన్యభాగమును యిచ్చి అందులో ఇతరవిక్రేతలవారు కొనకూడదని శాసించేయంత్రాల కొంతబ్లాక్ మార్కెటు తగ్గవనిసలహాయిచ్చిరి. మంత్రిగారాలోచింతుమనిరి. స్వ. వి.

విజయనగరానికి మంచి నీటి సరఫరా

ప్రభుత్వ సహాయం ఆవశ్యకత

రెవిన్యూమంత్రికి పురపాలకసంఘం విజ్ఞప్తి

విజయనగరం, జులై 16: "సుమారు 40 సంవత్సరములక్రితం వేసిన నీటిగొట్టాలు తుప్పుపట్టి ఏక్షణముందయినా నీటిసరఫరాకు భగ్నము వాటిల్లవచ్చునని భయపడుతున్నాము. ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం చేయనియెడల, విజయనగరపౌరులు ఈ మహాకరువుతోపాటు నీటికికూడా తీరని ఇబ్బందికిలోను కావలసివస్తుంది" అని ఈపురపాలకసంఘంవారు, రెవిన్యూమంత్రి హెచ్. సీతారామరెడ్డిగారికి సన్మానపత్రం సమర్పిస్తూ మనవి చేశారు. తాత్కాలిక పురపాలకసంఘాధ్యక్షుడు బి. రామసింగుగారు మంత్రిగారికి స్వాగతం చెప్పి పూలమాలా లంకృతులను చేసినతరువాత సన్మానపత్రం చదివి సమర్పించారు. ప్రస్తుతం జనాభా ద్విగుణీకృతమవుటచే సరఫరాసదుపాయం తగ్గిందనీ, ప్రస్తుతపు నీటినితోడ బొగ్గుయంత్రం మార్చి, విద్యుచ్ఛక్తియంత్రం ప్రవేశపెట్టుటకూ, కొత్తగొట్టములు వేయుటకూ రూ. 10. లక్షలు కావలెననీ, ఇందుకు ప్రభుత్వం పూర్తిగాకాని, సగభాగంకాని ఆర్థికసహాయం చేయనియెడల ప్రజలుఇబ్బందిమిక్కుటమగుననీ పత్రంలో తెలియచేశారు.

పురపాలకసంఘ హైస్కూలులో విద్యార్థులసంఖ్య పెరుగుచుండుటచే సరియైన వసతి సౌకర్యములు లేక ఇబ్బందిగా వున్నదనీ, ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనమందున్న "శాణాకచేరీ భవనం" ఆ స్కూలు కివ్వాలనీ అర్థించారు. ప్రస్తుతం రేషనింగ్ పద్ధతి వెంటనే రద్దు అయినయెడల ప్రజల యిబ్బందులు నివారణ అగుననికూడ విన్నవించారు.

సీతారామరెడ్డిగారు జవాబు ఇస్తూ, రాష్ట్రంలోని పట్టణాలన్నిటిలోనూ నీటిసరఫరా ఇబ్బంది కొంతమట్టుకు వుంటూనే వుందని, విజయనగర నీటిసరఫరా సదుపాయం విషయానికి కూడా తగినంత ప్రాధాన్యం ఇచ్చి మంత్రివర్గం సూచ్యాధ్యాపంలో పరిశీలించి వీలయగిగే సహాయమంతా చేసేటట్లు చూస్తానని అన్నారు. రేషనింగ్ గురించి మాట్లాడుతూ, ఇతర ధాన్యాలకు అలవాటుపడ్డ అడుగుజాతులవారుకూడా బియ్యంవాడుకచేయుటకు అలవాటుపడుటవలన, బియ్యం కరువు వచ్చిందని అభిప్రాయపడ్డారు.

పి. ఎల్. ఎన్. రాజు (ఎమ్. ఎల్. ఏ.) పసుమర్తి వీరభద్రస్వామి (ఎం. ఎల్: సి.) నారాయణం వెంకటచలమాలే ఎం. ఎల్. సి. పూసపాటి మాధవవర్మ, సెటిల్‌మెంట్ కమీషనరు, సి. ఎ. రామకృష్ణ ఎస్టేట్ మేనేజర్ ఆర్. నాగేశ్వరరావు, జిల్లాకలెక్టర్ వి. కె. రావు, ఎస్టేట్ ఎబాలిషన్ ట్రిబ్యూనల్ అధ్యక్షుడు, గరి మెళ్ళ కృష్ణమూర్తి గార్లు కూడా హాజరైనారు. అంబ్లాకుల గోపాలం గారి అభివందన కార్యాలతో సమావేశం ముగిసింది. స్వ. వి.

"శ్రీ లక్ష్మమ్మ కథ"

హైకోర్టులో కేసు

మదరాసు, జులై 20: "శ్రీ లక్ష్మమ్మ కథ" ఫిల్మును ప్రభుత్వంవారు నిషేధింపుచు జనంగిన ఉత్తరువు రద్దు చేయమని కోరుచు, ఫిల్ము నిర్మాత శ్రీ ఘంటసాల బలరామయ్యగారు దాఖలు చేసిన కేసు ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ సోమసుందరంగార్లు నేడు స్వీకరించి నోటీసుకై వాయిదా వేసిరి. తన ఫిల్ము సెంసరుబోర్డు వారికి చూపి, పోలీసు కమిషనరు సూచనపై కొన్ని భాగాలు తీసివేసినాక, సర్టిఫికేటు యిచ్చిరనియు, అది ప్రదర్శించుచుండగా జూనులో ప్రభుత్వంవారు దాన్ని నిషేధించుచు ఉత్తరువు చేయుటచే రూ. 6 లక్షలు ఖర్చుచేసిన ఫిల్మునకు యింతవరకు 3 లక్షలుమాత్రం వచ్చెననియు, అది బాగుగా జనాదరణ పొందుచున్నందున ప్రదర్శన కనుమతించుచు మాండమసు ఉత్తరువును, నిషేధమును తొలగించుచు సెర్టియోరి ఉత్తరువును జారీచేయవలె ననియు, కోరెను. ప్రభుత్వానికి నోటీసు ఇచ్చుటకై కేసు వాయిదా వేయబడెను.

అల్లాడి కృష్ణస్వామిగారు అర్జీదారుని తరపున వాదించిరి.

కార్మిక సంఘం కేసు

మదరాసు, జులై 20: మదరాసు కనుర్పలు ఎంప్లాయీసు యూనియన్ను నిషేధించు ప్రభుత్వ ఉత్తరువును రద్దు చేయవలసిందిగా, సదరు సంఘ కార్యదర్శి వి. సుబ్రహ్మణ్యంగారు కేసు దాఖలు చేసిరి.

తమ సంఘం 1944 లో స్థాపింప బడినదనియు, దాని కార్యాలయం మదరాసు పోలీసు వారు మే 9వ తేదీన సోదా చేసిరనియు, సంఘాన్ని అక్రమ సంఘంగా ప్రకటించినట్లు తెలిసెననియు, నూతన రాజ్యాంగ చట్టం వచ్చినాక క్రిమినలు లా సవరణ చట్టం రద్దయినది కావునను, మదరాసు ప్రజా శాంతి రక్షణ చట్టం 12వ సెక్షను అక్రమమనియు, ఉత్తరువు చేయవలసిందిగా అర్జీదారు కోరెను. ప్రభుత్వానికి నోటీసు యిచ్చుటకు గాను కేసు వాయిదా వేయబడెను.

ప్రభుత్వ ఖద్దరు కేంద్రములలో నిల్వలు

విమర్శకు ప్రభుత్వ జవాబు

మదరాసు, జులై 20: ప్రభుత్వఖద్దరు కేంద్రములలో ఖద్దరు నిల్వయుండిపోయిందనీ అయినా ప్రభుత్వము ప్రజలకు విక్రయించుట లేదని అభిప్రాయమున్నట్లు ప్రభుత్వమువారు గమనించుచున్నారు. ప్రభుత్వఖాదీ కేంద్రములలోని వుత్పత్తిని అమ్మకమునకు విడుదల చేయవలెనని రాష్ట్రములోని వస్త్రవ్యాపారులు, బొంబాయి వర్తకులు రాష్ట్రఫిర్కా అభివృద్ధి ఉద్యోగికి వ్రాయుచున్నారు.

ఈ సందర్భములో ఖద్దరుస్కీము స్వావలంబనకొరకు ఉద్దేశించబడినదనిప్రభుత్వమువారు ప్రజలకు నచ్చచెప్పదలచుకొనిరి. 5 గ్రామాల్లో ఉత్పత్తిఅయ్యే ఖద్దరును ఆ గ్రామస్తులే వాడుకొనవలెనని ఈస్కీము యొక్క ఉద్దేశ్యము. సంవత్సరమునకు 10 లక్షలగజముల ఖద్దరు తయారగుచున్నది.1950 మార్చి ఆఖరుకు నాలుగు నెలల వుత్పత్తిఅంటే ఘమారు 3 లక్షల 67 వేల గజముల ఖద్దరు నిల్వయున్నది. ఇది వాస్తవముగ మిగులు ఏమీ కాదు. స్కీములో ఉద్దేశించినట్లు జనాభాఅంతా ఖద్దరే వాడిన 76 లక్షల గజములు కావలెను. కొన్ని కేంద్రములలో ప్రజలు స్కీమువల్ల లాభములను గ్రహించి మిల్లువస్త్రములకు బదులు ఖద్దరువాడుకను ఎక్కువచేసుకొనుచున్నారు. మరికొన్ని కేంద్రములలో ఇప్పుడిప్పుడే స్కీము ప్రయోజనములను గ్రహించుచున్నారు. ఖద్దరువిలువను తెలుసుకొనుటకు కొంతకాలము తీసుకుంటుంది. ఇప్పుడు వున్న నిల్వ కేవలం తాత్కాలికమే. ప్రభుత్వమువారు మిగులును ప్రభుత్వ శాఖలు, స్థానికసంస్థల అవసరములకు వుపయోగించుచున్నారు. అప్పటికీ మిగులువున్న సరిసరపట్టణములలో డిపోలుపెట్టి విడుదల చేయవచ్చును. ప్రవేటు వర్తకులద్వారా సరుకు విడుదలచేసే ఉద్దేశ్యములేదని ప్రభుత్వము నేడొక ప్రకటనచేసెను.

మురికిగూడెముల ఖర్చు

మదరాసు నగరంలో మురికిగూడెముల బాగుచేయుటకుగాను రూ 10 లక్షలు హరిజన నిధినుండి యిమ్మని కార్పొరేషను కమిషనరు కోరగా, హరిజననిధి గ్రామాలకేగాని,పట్నాలకుకాదని చెప్పి ప్రభుత్వంవారు నిరాకరించిరి.

కాని కార్పొరేషను ¾ వంతు ఖర్చును భరించితే ¼ వంతు ప్రభుత్వం యిస్తామన్నారు.

నగరంలో 190 గూడెములున్నవని, అందు 86 మాత్రం కార్పొరేషను జాగాలోని గనుక వాటికి ¼ ఖర్చు ప్రభుత్వవారిని కోరెదమని, మిగిలినవాటి పూచీ ప్రభుత్వముదేనని కమిషనరుగారు బదులువ్రాసిరి.

షినాయినగరు నివాసులు

మదరాసు కార్పొరేషను కట్టించిన షినాయినగరంలో యిండ్లు పుచ్చుకొన్న వారిలో కార్పొరేషను ఉద్యోగులకు, యితరులకు వ్యత్యాసంచూపరాదని ప్రభుత్వంవారు కమీషనరుకి వ్రాసిరి. కార్పొరేషను ఉద్యోగులకు స్థలం రూ. 500 చొ॥ న యిచ్చి మిగిలిన వారికి రూ. 1250 చొ॥ న లెక్క వేసిరి. ఉద్యోగులను అడ్డుకుండుటకు వాయిదాలపై తీర్చుకొనుటకు అనుమతించి, యితరులను అంతాసామ్యం ఒకేసారి కట్టమన్నారు. ఇట్లు చేయరాదని ప్రభుత్వంవారు కమిషనరుకి వ్రాసిరి. ఈ విషయం కౌన్సిల్‌లో చర్చించబడును.

షినాయినగరు అతిశ్వరగాకట్టించినందుకు మెచ్చుకొనుచు కమిషనరుగౌరవార్థం అచటి పార్కునకు "నరశింహంపార్కు" అనిపేరు పెట్టమని షినాయిని నగరనివాసులు కార్పొరేషన్ను కోరిరి.

రెండు ఊపుల్లో అట్లాంటిక్ దాటే రాకెట్

నిర్మాణప్రయత్నంలో అమెరికా

కృషి వైఫల్యం

కోకో, (ఫ్లారిడా, అమెరికా) జులై 19: రెండు ఊపుల్లో అట్లాంటిక్ సముద్రాన్ని దాటే రాకెట్‌ను నిర్మించటానికి అమెరికా చేసిన రెండవప్రయత్నం కూడా నేడు విఫలమయింది.

అట్లాంటిక్ సముద్రాన్ని దాటించటానికి అమెరికా పరిశోధనలు జరుపుతున్న రెండు ఊపుల రాకెట్ బరువు 14 టన్నులు ఉన్నది. పొడుగు 45 అడుగులు. ఇది.జర్మన్లు తయారుచేసిన వి. 2 రకపు ఎగిరేబాంబుకి అమెరికన్లు కొంతమార్పుచేసి సాధించినది. మామూలు రాకెట్లు ఒకేసారిమందు పేలటంవల్ల వచ్చిన ఊపుతో ముందుకు వెళ్లిపోతయ్ కాని ఒక్క ఊపుతోనే అట్లాంటిక్‌ను దాటటం సాధ్యం కానందువల్ల కొంతదూరం వెళ్ళిన తరవాతి, మళ్లీ కొంతమందుపేలి ఇంకొక ఊపును ఇచ్చే ఏర్పాటు ఇందులో చేయబడ్డది.

అగ్నిప్రమాదాలు

మదరాసు, 21: వ్యాసరపాడి యందు సుందరాపురంలో 18 గుడిసెలు నిన్న ఉదయం అగ్ని ప్రమాదంవల్ల కాలిపోయినవి. రూ 6000 నష్టం కలిగింది.

నిన్న మధ్యాహ్నం కోడంబాకం హైరోడునందు ఫిల్ములు తీసుక పోతున్న మోటారు కారుకి నిప్పంటు కొనెను. మూడు ఫైరు ఇంజనులువచ్చి ఆర్పినవి.


ప్రకాశవంతమైన
చలువకు
సరియైన సబ్బు
కావేరి
బార్ సోప

రేడియో

జులై 23 ఆదివారం

విజయవాడ

7 వా॥ 7-15 విరామ సంగీతము (రి). 7-20 శరీరారోగ్య సాధన నిర్వహణ దిగవల్లి శేషగిరిరావు. 7-30 అయ్యగారి సోమేశ్వర రావు వీణ. 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8-30 వినువీధి. 1 చిత్రవాణి (రి). 1-50 వా॥ 4 పేరంటము. 5-30 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ. 6-10 ప్రకటనలు. 6-20 గీతమంజరి (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 అయ్యగారి సోమేశ్వర రావు వీణ. 8 మారెళ్ళ కేశవరావు వయొలిన్. 9-15 తారాపథము (రి). 9-30 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ.

మద్రాసు (ఎ)

7 స్వాగతము 7-30 ఉదయసంగీతము (రి) 8-15 గానమంజరి (రి) 8-30 తిరుచ్చి వలె 9 గాత్ర సంగీతము (రి) 1 వి. మాడామతీ ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రా 1-50 సినిమాసంగీతము (రి) 2-10 గానమాలిక (రి) తిరుచ్చివలె 3 ఎన్. కేశ వేణువు 4 బి వలె 5-30 ఇ. హరి హరన్ 6-15 గంగుబాయ్ సుబ్రహ్మణ్యం 6-45 పట్టమాభై సుందరం 7-30 గీతమంజరి 7-45 టి. వి. వసంత 8-30 బి వలె 9-15 ఎ. ఎన్, పంచాపకేశన్ 9-45 పాశ్చాత్య సంగీతము (రి)

మద్రాసు (బి)

7 వార్తలు, 7-15 టి. వి. రత్నం (రి) 7-30 (ఎ) వలె. 1 (ఎ) వలె. 1-40 సినిమా (రి) 1-50 వా॥ 2 ఆటవిడుపు: నిర్వహణ - న్యాపతి రాఘవరావు. 2-45 (ఎ) వలె. 4 కదంబము (రి) 4-30 (ఎ) వలె. 5-30 వలె. 6-15 సాయంసంగీతము (రి) 6-30 గ్రామస్తుల కార్యక్రమం. 7 వా॥ 7-15 గ్రామస్తుల కార్యక్రమం. 7-30 (ఎ) వలె. 8-30 టి. ఎన్. కృష్ణ 5 వయొలిన్. 9 (ఎ) వలె. 9-45 శ్రోతలు కోరిన పాటలు (రి)

హైద్రాబాద్

ఉ॥ 7-0 వార్తలు; 7-15 నేదునూరి కృష్ణమూర్తి; కర్ణాటకసంగీతము; 7-15 వయొలిన్ రికార్డులు. 8-15 నేదునూరి కృష్ణమూర్తి; 8-30 ఖ్యాల్ అసావేరి మాధవరావు; 8-45 దాద్రా, ఘజల్; షిరాజ్ అహ్మద్ ఖాన్; 9-15 బాలవినోదం నిర్వహణ-"అన్నయ్య"; 12-30 కళేబాదర్ రికార్డులు. 1-0 వాద్య సంగీతము 3. 1-10 విరామసంగీతము 3. 1-40 వీణ 3. 1-50 వార్తలు; 2-0 ఖ్యాల్ మార్వా మాధవరావు; 2-10 గానమాలిక (రి) తిరుచ్చివలె 3 ఎన్. కేశ వేణువు 4 బి వలె 5-30 ఇ. హరి హరన్ 5 6-15 గంగుబాయ్ సుబ్రహ్మణ్యం 6-45 పట్టమాభై సుందరం 7-30 గీతమంజరి 7-45 టి. వి. వసంత 8-30 బి వలె 9-15 ఎ. ఎన్, పంచాపకేశన్ 9-45 పాశ్చాత్య సంగీతము (రి)

మద్రాసు ధరలు

మదరాసు, జులై 21:

బంగారు - పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డ్‌బొమ్మ సేల్సు టాక్సుతో సహా రు. 76 6-0 పెట్లాబంగారు తులం 115-2-0 మూసబంగారు 113-0-0 వీమవండి తులం 100 కి (రెడి) 183-8-0 పండి తులం 1-కి 1-14-0.

వేరుసెనగ: (531 పౌ1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు (మెషీన్ - సేల్సుటాక్సుతో సహా) కోరమాండల్ రు. 204-8-0, 205 కాంబేష్ రు. వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఏవరేజ) బిలో 8% యఫ్. యఫ్. ఎ. రు. 397-8-0 రెడి 2% యఫ్. యఫ్. ఎ. రు.

జూలై రు. 398,400 ఆగస్టు రు. 410,401 సెప్టంబరు రు. 400-0-0, 401 0-0.

కొబ్బరికాయనూనె (37 పౌన్లు గల డబ్బా) బ్రాండికి క్విలాన్. రు. 37-14-9, 38-4-9

ఆముదం

"నరసరావుపేట"	రు.	290
"తిరుపత్తూర్"	రు.	286

పంచదార

"నెల్లికుప్పము"	(2 అందరు)	89-10-6
"లహారియా"	(2 అందరు)	
"లోహాట్టు"	(2 అందరు)	91-10-6
"సరయూ"	(2 అందరు)	91-3-3
"ధిగాహా"	(2 అందరు)	రు. 92-0-2

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూలై 20:

అక్టోబర్ 37.68/37.74 డిసెంబరు 37.58/37.61 మార్చి 37.55/7.58 మే 37.45/37.45 జూలై 36.81/36.81 అక్టోబర్ 33.91/33.90 డిసెంబర్ 33.65/నా. మిడ్లింగ్ హాజరు 38.95 అప్లాండు (గల్ఫ్‌పోర్టు) 37.91 (కనిష్టధర) 37.21

కుష్ఠు * బొల్లి

[illegible]

ముఖ్య పట్నం నిర్ణయం ప్రజావాంఛ

'ఏ విధంగా ఉండదు'

విశాఖ విభజనసమస్య: శ్రీకాకుళం బహిరంగసభలో రెవిన్యూ మంత్రి ఉద్ఘాటన

శ్రీకాకుళమే ముఖ్యపట్నంగా ఉండాలని మంత్రిగారికి వివిధసంఘాల విన్నపాలు

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జులై 18: "ప్రజాభీష్టం నెరవేర్చడమే ప్రజాప్రభుత్వ ధర్మం. మా దృక్పథముకూడా అంతే. మీరందరూ ఏవిధంగా కోరుతున్నారో అట్లుగాక అన్యథా చేయడం మా అభిమతం కాదు. కొత్తజిల్లా కేంద్రనిర్ణయం విషయంలో చూడవలసిన ప్రదేశాలు చూశాను. ఇక ఈ విషయమై మంత్రివర్గంతోనూ, ముఖ్యంగా ముఖ్యమంత్రితోనూ సంప్రతించి ఒక నిర్ణయం చేయాలి. అయితే మీ ఆశలు నిరాశలు కానేరవని నా ఊహ" అని రెవిన్యూమంత్రి గౌ. హోలహార్సి సీతారామ రెడ్డిగారు నిన్న సాయంత్రం ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

సభకుపూర్వం మంత్రిగారు ఈ వూళ్ళోని 120 యకరాల ప్లాటు, 80 ఎకరాల ప్లాటు, బలగ, సాతి శ్రీకాకుళం మొదలగు ప్రదేశాలను చూశారు. జిల్లాకలెక్టరు, సబుకలెక్టరు, చైర్మన్, స్థానిక ఎం. ఎల్. ఏలు, పురప్రముఖులు వారితో వెళ్ళారు.

తర్వాత చక్కగా అలంకరింపబడిన పందిటిలో పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టరు గైనేడు వెంకటరావు నాయుడుగారి అధ్యక్షతను సభ జరిగింది. 5000 మంది హాజరైనారు. ప్రార్థనానంతరము, గరిమెళ్ళ కుమారస్వామి, (ఎం. యల్. ఎ.) గారు మంత్రిగారి దేశసేవను, వారిరాక వుద్దేశమును, ప్రజల కోరికలను గుర్తించారు.

పురపాలక సంఘంతరపున చైర్మన్‌గారు మంత్రిగారికి సన్మానపత్రం సమర్పించారు. అందులో వారు, 1861 ప్రాంతాలలో ఛత్రపురంనుండి తునివరకు వున్న జిల్లాలకు శ్రీకాకుళమే ముఖ్యపట్నమనీ, ఇప్పుడు కూడా ఒక్క రెవిన్యూ, న్యాయశాఖలు తప్ప మిగతి జిల్లా కార్యాలయాలన్నీ యీ పట్టణములోనే వున్నవనీ జిల్లాలోని అన్ని భాగాలకు కేంద్రంగా వున్నదనీ, మంత్రులందరు శ్రీకాకుళమే జిల్లా కేంద్రమని బహిరంగసభలలో వాగ్దానములు చేసి వున్నారనీ, బడ్జెట్టులో తదనుసారంగా ఆర్థికమంత్రిగారు బ్లాకుగ్రాంటు కూడా ఇచ్చివున్నారనీ, గాన తుదినిర్ణయం చేయుటలో శ్రీకాకుళం జిల్లా యని నామకరణం చేసి శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా చేయాలనీ కోరారు. ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు శ్రీకాకుళం తాలూకా కాంగ్రెసు సంఘాల తరపుననూ జి. వి. రవణమూర్తిగారు సన్మానపత్రాలు సమర్పిస్తూ ఎస్టేట్ల రద్దుబిల్లు రెండవ ప్రకటన చేయాలనీ ఇరిగేషన్ స్కీములు అమలుపరచి చెరువుల మరమ్మత్తు చేయాలనీ, జిల్లా విభజన ఆగస్టు 15 నుంచి అమలుపర్చవలెననీ, యీతిబాధలు, ఉద్యోగుల లంచగొండితనము, పల్లబజారులకు సదవకాశమిచ్చుచున్న కంట్రోళ్ళను వెంటనే తొలగించాలని రాష్ట్రానికీ-రాష్ట్రానికీ మధ్య వర్తకవ్యాపారాలకు ఎటువంటి ఆడ్డంకులు లేకుండా చేయాలనీ, భారీపరిశ్రమల నేర్పాటు చేయాలనిన్నీ కోరారు. ఉత్తర విశాఖజిల్లా యిరిగేషన్ స్థాయీసంఘం తరపున ఆర్. రామచంద్రరావుగారు మంత్రిగారు వంశధారా ప్రాజక్టుస్థలం చూడకుండా వల్లి పోవడం ప్రజలకు ఆశాభంగం కలిగిందనీ, అనేకమైన పెద్ద నదులు, సాగరాలు, చెరువులూ వుండిన్నీ తగినంత నీరులేకుండా యీజిల్లా పంటలకు వెనుకబడిందంటే, యీజిల్లాయందు చిన్నచూపే కారణమనీ, వెంటనే వంశధారా ప్రాజక్టు, నాగావళీ మహేంద్రతనయ, బాహుదానదులకు ఆనకట్టలు కట్టిన అనేకవేల యకరాలు పల్లపుభూములు గాతయారై మంచిపంట పండకలదనీ విన్నవించారు. కప్పగంతుల సుబ్బారావుగారు యానాం రైతుల విషయములో 1336 యాక్టు అమలుపర్చాలనీ, గవర్నమెంటు జిరాయితీ ఎస్టేటు జిరాయితీలని అనేక విధాలుగా వుంచుటకంటే రైతాంగానికి అనావృష్టివిధంగా భూశిస్తు విధానమార్చాలనీ, మూడిచిన్నూ ఒక మెమొరాండం సమర్పించారు. బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రిగారు 15 ఏళ్ల క్రితం సర్. ఎ. పి. పాత్రోగారి అధ్యక్షతను, ఉ॥ వి॥ జిల్లాలోని అనేక ప్రజాసంఘాల ప్రాతినిధ్యంతో కోరబడిన శ్రీకాకుళం జిల్లా ఏర్పాటునూ, జిల్లాకు ముఖ్యపట్నంగా శ్రీకాకుళమే ఉండాలన్నవారినీ ఈనాటి ప్రజాసంఘాలూ, అధికారులూ, అనధికారులూకూడా బలపరిచారనీ, ఇదే నిర్ణయం త్వరలో జరుగుతుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారనీ అన్నారు.

మంత్రిగారి జవాబు

మంత్రిగారు సమాధానమిస్తూ మొదటవైన సేర్కొన్న విధంగా అన్నారు. తర్వాత, జిల్లా విభజన నిర్ణయం చేసినంతలోనే యిదే క్రొత్తజిల్లా అభివృద్ధికు పాత [illegible] [illegible] వారికి పట్టు పీతాంబరమును సమర్పించగా దానిని భక్తోచితవిధానంలో తలనుడ్డగాచుట్టుకొని, దేవాలయముచుట్టు ప్రదక్షిణం చేసారు. వరాహనరసింహ స్వామిని, లక్ష్మిని, ఇతర దేవతలను మంత్రిగారు క్రమప్రకారం సేవించారు. (స్వ.వి.)

మంత్రిగారి ఆగమనం: పౌరప్రముఖుల విజ్ఞప్తి

మంత్రి సీతారామ రెడ్డిగారు, నారాయణం వెంకటచలపతి తిదితర బృందముతో నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు. జిల్లా విభజన 15 ఆగస్టునుండీ అమలుపరుస్తామన్న ప్రభుత్వం ప్రకటించినందున పౌరులు మహా ఉత్సాహంతో వారికి స్వాగతమిచ్చారు. పురపాలకసంఘ భవనంలో పౌరుల తరపున ప్రముఖులు ఒక మెమొరాండం మంత్రిగారికి సమర్పించారు.

పూర్వ డైరెక్టరు [illegible] బరాటం వెంకటరమణయ్య పెట్టగారు, శ్రీకాకుళ ప్రాచీనాన్నత్యం మహమ్మదీయుల పాలనలోనే గాక బ్రిటిష్‌ప్రభుత్వ పాలనలోకూడా 1860 [illegible] వున్నదనీ, జిల్లాజడ్జీ, కలక్టరులు కచేరీలు ఒకవిధముగనూ, యింకోజిల్లాకు మరోవిధముగానూ యెన్నడూ జరుగదనీ, ఈ జిల్లాకు 108 లక్షల ఖర్చుమీద 20 స్కీములను 1951 లోగా పూర్తిచేయనున్నామనీ, అందు 1, 2 మాసాలలో 30 లక్షలను ఖర్చు చేయ సిద్ధముగా ప్రభుత్వం వున్నదనీ వంశధారప్రాజక్టు నిర్మాణంకూడా జరుగగలదనీ అన్నారు. కోయంబత్తూరులో విద్యుత్తు సహాయంతో గ్రామీణులు నీటిని పైకి తెచ్చి మంచిపంటలు పండిస్తున్నారు. అట్టి సదవకాశం మీ జిల్లా కున్నూ 1952 నాటికి మాచిఖండస్కీముతో లభించగలదు. విద్యుత్తువల్ల అనేక పట్టణాలే గాక గ్రామాలున్నూ బాగా అభివృద్ధిని వ్యావసాయికంగానూ, పారిశ్రామికంగా పొందగలవు. కంట్రోళ్లు తీసివేసే విషయం కేంద్ర ప్రభుత్వానిది. ఒక్క మన మద్రాసు ప్రభుత్వం వద్దంటే అగిపోయేది కాదు. కంట్రోళ్లు ప్రజల సదుపాయానికేనని అనాధరనీయులైన కేంద్ర ప్రభుత్వమంత్రులు నిర్ణయించారు, వారున్నూ శాసనసభ్యుల అభిప్రాయాల్ని ప్రశ్నలరూపంగా తీసుకొని, ఒక కమిటీని యింగువిషయంలో వేసి మరీ యీ నిర్ణయం చేశారు.

భూమిశిస్తు విధానం విషయంలో మంచి సలహాలు సుబ్బారావుగారు చూపించవచ్చు కాని లీగల్‌గా అది ఆలోచనచేయాలి. అందుకు వేరే మంత్రివుండడం అవుసరం. అది గాక యింత అనల్పకాలంలో 10 పేజీల అంశాలకి జవాబు యివ్వటానికి అవకాశం తక్కువ.

ప్రజలు, కాంగ్రెసుసంఘాలు, ప్రభుత్వోద్యోగులు సహకరించి పనిచేయునపుడే ప్రజాప్రభుత్వాలు ప్రజానురంజకంగా పనిచేయగలవు. ప్రజల అవసరాలను తీర్చటమే ప్రజాప్రభుత్వాల లక్ష్యం. ఆ లక్ష్యసాధనకే మేము కృషిచేస్తున్నాం అని మంత్రిగారు ప్రసంగించారు. కప్పగంతుల సుబ్బారావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

విశాఖజిల్లాను విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు గావిభిజించు విషయమై మాట్లాడుతూ, ఈ విభజనన్యాయ, కార్యశాఖల విభజనసమయం లోజరుపవచ్చునని, ఆగస్టు 15 నాటికి విభజనకు సంబంధించిన చిల్లరసమస్యలన్నీ, పరిష్కారమైతేఅనాటికే విభజన అమలు జరుగవచ్చునీ మంత్రి సీతారామ రెడ్డిగారు తెలిపారు.

జిల్లావిభజన పరిపాలనా సౌలభ్యంకోసం జరుగుతున్నదనీ, శ్రీకాకుళంప్రాంతం ప్రత్యేక జిల్లాగాఅభివృద్ధి పొందటానికి 50, 60 లక్షలజాకాళర్చుపుడుందనీ, మంత్రి గారన్నారు.

మంత్రిగారు కోరినంగున సింధియానౌకా నిర్మాణంపనీ స్థానికయజమానీ ఐ. ఎస్. వంకవాలాగారు మంత్రిగారిని కలుసుకొని ఇటీవల కంపెనీలోని ముగ్గురు మోటారుడ్రైవర్లు తొలగించబడిన విషయమై మాట్లాడారు.

సింహాచలంలో నేటిఉదయం దేవస్థానం వారు మంత్రిగారిని దేవాలయ మర్యాదలతో గౌరవించారు. మంత్రిగారిని దేవస్థానఆచార ప్రకారం పల్లకీలో కొండపైకితీసుకువెళ్లారు. వారికి పట్టు పీతాంబరమును సమర్పించగా దానిని భక్తోచితవిధానంలో తలనుడ్డగాచుట్టుకొని, దేవాలయముచుట్టు ప్రదక్షిణం చేసారు. వరాహనరసింహ స్వామిని, లక్ష్మిని, ఇతర దేవతలను మంత్రిగారు క్రమప్రకారం సేవించారు. (స్వ.వి.)

కాళహస్తి పంచాయితీబోర్డు సభ్యునిపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు దావా

తిరుపతి మేజస్ట్రేటుకోర్టులో విచారణ

తిరుపతి, జులై 19: కాళహస్తి పంచాయతీ బోర్డు సభ్యుడు ఎస్. ఎల్లప్పరెడ్డిగారిపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పెట్టిన కేసు నిన్న సానిక ఎడిషనల్ ఫస్టుక్లాస్ మేజస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చినది. వాది ఎన్. కె. శివయ్యగారు తమ సాక్ష్యములో ఇట్లా అన్నారు.

ముద్దాయి ఎస్. ఎల్లప్పరెడ్డిగారు కాళహస్తి పంచాయతీబోర్డు సభ్యుడుగాను, ఉపాధ్యక్షుడుగాను వున్నారు. గత ఎన్నికలనుంచి పదవిలో వున్నారు. బోర్డువారు కాళహస్తిలో ముత్యాలమ్మగుడి వీధికి సిమెంటు కాంక్రీటు వేయుటకు 1948 నవంబరు నెలలో తీర్మానించి, ప్రభుత్వంవారి అంగీకారాన్ని పొంది, జరుపుటకుగాను హైవేస్ శాఖవారికి అప్పగించుటకు తీర్మానించారు. చిత్తూరు హైవేస్ డివిజనల్ ఇంజనీరుగారు, యీ పనికిగాను టెండర్లు పిలిచారు. ఆఖరుకు ఎల్లప్పరెడ్డిగారితో యీ పని జరుపుటకు ఒక ఎగ్రిమెంటు చేసుకోబడినట్లు నాకు తెలిపారు. 49 డిసెంబరు 27 న ఎల్లప్పరెడ్డిగారి సభ్యత్వం పోయినట్లు తెల్పే నేను నోటీసు ఇచ్చినాను. అయినా, ముద్దాయి బోర్డు సమావేశమునకువచ్చి మీటింగు పుస్తకంలో సంతకము చేసారు. ఈ బోర్డు పని పంచాయతీబోర్డుకు చెందినది, ఈ పనిలో ముద్దాయి జోక్యం పుచ్చుకొనుటచేత వారి సభ్యత్వమునకు చట్టప్రకారం భంగం కలిగినది, గనుక సభ్యత్వ పదవిపోయినట్లు నేను నోటీసు ఇచ్చినాను.

చిత్తూరునుండి వచ్చిన న్యాయవాది యం. సింగరాచారి క్రాస్ విచారణ చేయగా వాది ఇట్లు తెలిపారు: మొన్న మార్చి 9 న వుత్తర్వు రాలేదు. ఈ సభ్యుని అనర్హత గూర్చి పై అధికారులకు వ్రాసినప్పటికి ఏలాటి జవాబు రాలేదు.

అందుపై నేనుముద్దాయికినోటీసుఇచ్చాను. నోటీసులో చెప్పి కనపరచినట్లు సభ్యత్వం పోలేదని ముద్దాయి తిరుగు నోటీసు ఇచ్చారు. ముద్దాయి అనర్హత విషయమును నేను బోర్డువారి గమనమునకు తెలిపాను. ముద్దాయికి సమావేశాల నోటీసు పంపమని మాని వేసినాను. బోర్డు వారి ఒక ప్రత్యేక సమావేశము చేసి. అందులో ముద్దాయి అనర్హత విషయమును చర్చించి, వారికి అనర్హత లేదని అధ్యక్షుడు సమావేశ నోటీసులు పంపుతూ వచ్చినారు. ఇందుకుగాను జరిగిన సమావేశములో ముగ్గురు సభ్యులు సమ్మతిని తెల్పి వెళ్లిపోయారు, సమావేశము జరిగిన మరుదినమే ముద్దాయిపై నేను చర్యకు పూనుకొన్నాను. ప్రాసిక్యూషన్ దాఖల్ చేసేందుకు బోర్డువారి వుత్తర్వు పొంద లేదు. ఈ విషయములో జిల్లా జడ్జి దాఖల్ చేయుటకుగాను బోర్డువారికి తెలుప లేదు. ఈ సందర్భములో ప్రభుత్వం వద్దనుండి రెండు మూడు జాబులు వచ్చినవి. నాఅభిప్రాయ ప్రకారము ముద్దాయికి సభ్యత్వము పోయినది. ముద్దాయి పాల్గొన్న సమావేశాలలో చేసిన తీర్మానాలు చెల్లనేరవు. గనుక బోర్డువారి తీర్మానములు ఆప్పటినుండి ఆచరణకు తేవడము లేదు. గత నవంబర్ నెలలో యీ తగాదాలు ఏర్పడి నప్పటి నుండి బోర్డులో పనులు ఏర్పడినవి. బోర్డులో ముద్దాయికి ఎదరికక్షికి చేసిన పనులు పరమరాయు సురక్కుల్ అనే వారు నాకు ఆర్థిక సహాయము చేయడము లేదు. ప్రాసిక్యూషన్ చేయులకు అధికారం నాకే యుండుట చేత యీ దావా చేయుటకు మునుపు ప్రభుత్వంవారి వుత్తర్వుపొంద లేదు.

అంతటితో నిన్న విచారణ పూర్తి అయి తిరిగి 29 వ తేదికి వాయిదా పడింది. (స్వ. వి.)

అమెరికాలో 2 లక్షల మంది కొత్త సైనికుల సమీకరణ

రక్షణశాఖవారి యుద్ధసన్నాహాలు

వాషింగ్టన్, జులై 20: పరిమిత సంఖ్యలో సైనిక, నావిక, విమాన శాఖలకు చెందిన రిజర్వు సైనికులను పిలువవలసిందని రక్షణశాఖా కార్యదర్శి లూయీజాన్సన్‌కు అధ్యక్షుడు ట్రూమన్ చెసిన ఆ దేశాన్నను సరించి నేడు రక్షణశాఖవారు పని ప్రారంభించారు. వెంటనే యుద్ధంలోకి తీసుకొనబడడానికీ, రెండుసైనిక దళాలు శిక్షణ పొంది సాయుధం చేయబడడానికీ, అనేక దళాల జాతీయ రక్షకులను చైతన్య వంతం చేయడానికీ 2లక్షల సైనికులు తీసుకొన బడతారట.

అమెరికాకు 20,05,000 సంఖ్య లో సాయుధబలాలుండడానికి అట్టం అనుమతిస్తుంది గాని ప్రస్తుతం ఉన్న సాయుధ బలాల సంఖ్య 14లక్షలే. సాయుధబలాల పరిమితి శాసనాన్ని రద్దు చేయమని నిన్న ట్రూమన్ కాంగ్రెసును కోరాడు.

ఇతర దేశాలకు అమెరికా చేసే ఆయుధ సహాయ ప్రణాళిక యావత్తూ సవరణ చేయడానికి ఏర్పాట్లు వెంటనే ఆరంభమవుతవని ప్రభుత్వాధికారులు చెప్పారు. ఉత్తర అట్లాంటికు వగైరా దేశాల ఆయుధ నిర్మాణం చురుకుగా సాగడానికి ధనం కావాలని నిన్న ట్రూమన్ కాంగ్రెసుకు తెలిపాడు.

జాబితాలో ఏయే దేశాలు చేర్చబడేదీ ట్రూమన్ కాంగ్రెసును కోరే మొత్తం పై ఆధారపడుతుందట. అమెరికా నుంచి సహాయం స్వీకరించే కీలక దేశాలలో బెల్జాంట్, స్పెయిను, ఇజ్రేల్, కొన్నిమధ్య ప్రాచ్య అరబ్బు రాజ్యాలు ఉన్నవట.

బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్, నార్వే, డెన్మార్కు, గ్రీస్, టర్కీ, పర్షియా, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియాలకు ఇదివరకే అమెరికా ఆయుధ సహాయం ఇస్తున్నది. ఇటీవల పోర్చుగల్, ఇండోచైనాలు ఈ జాబితాలో చేర్చబడినవి.

అమెరికను యుద్ధతంత్రజ్ఞులిప్పటికీ పశ్చిమ యూరపు భద్రతే ప్రధాన సమస్యగాభావిస్తున్నారట. అమెరికా మంజూరుచేసే అనవసరద్రవ్యం ఈ కీలక దేశాలకు ఆయుధాలు సరఫరా చేయడానికే వినియోగించబడు తుందట.

కొరియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ పశ్చిమ జర్మను సేనలను సృష్టించే ఆలోచనలు జరగ లేదట.

ఆంధ్రప్రదేశ్ టూరు లో ఎలెక్ట్రిసిటీ ఇబ్బంది

(o)

వాడకందారుల సమావేశ తీర్మానాలు

ప్రొద్దుటూరు, జులై 19: ఈ వూళ్ళోని ఎలెక్ట్రిసిటీ వాడకందార్లు నిన్న పి. నరసింహారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనారు. ఈ వూళ్ళోని చెడిపోయిన పవర్ హౌసును ప్రభుత్వానికి వెంటనే స్వాధీనం చేస్తూ, విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి తగినపరికరాలు, హంసులు కలుగచేయవలసిందని ప్రొద్దుటూరు పవర్ అండ్ లైటు లిమిటెడ్ మేనేజింగు డైరెక్టరును కోరుతూనూ, ప్రభుత్వం యీ సంస్థను వెంటనే స్వాధీనపరచుకొని, ప్రజలకు సాధ్యమైనంత త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలనితీర్మానించారు. (స్వ. వి.)

బందరులో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు

మదరాసు, జులై 20: బందరు పట్టణ కాంగ్రెసు పంచాయతీ ఎన్నికల సందర్భమున చాలమంది ఓటర్లు పోలింగు స్టేషనుకు వచ్చి రహస్యముగ గాక బహిరంగముగ ఓటు చేయవలసి వచ్చుటచే ఓటు చేయకుండా తిరిగి వెళ్లి పోయిరని కొన్ని పత్రికలలో ప్రకటించ బడెను. కాని ఈ పద్ధతిని స్థానిక కాంగ్రెసు సంస్థలు గాని, రిటర్నింగు ఆఫీసర్లు గాని ఏర్పాటు చేయలేదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము వారు పంపిన ఎన్నికల నిబంధనలు (6) వ సూత్రము ప్రకారం బహిరంగ ఓటింగు అమలు జరుపబడెను. ఇదీ గాక రాష్ట్ర సంఘమే బాలెటు పేపరు షీటును అచ్చువేసి పంపెను. ఇందుకు స్థానిక సంఘముల జవాబుదారీ ఏమీలేదని పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ విన్న కోటరాములింగం గారు వ్రాయుచున్నారు.

ఆయుర్వేదశాస్త్రప్రాశస్త్యము! డాక్టరు జాన్సన్ ప్రశస్తమైన

ఎలిగ్జిర్ - డి - చ్యవన

(ఉత్తమమైన బలప్రవర్ధిని)

నరముల దౌర్బల్యతకు, పోయిన బలమును తిరిగి చేకూర్చుటకు యిది అమోఘముగా పని చేయును. బలహీనత, పురాణ ఉబ్బసం దగ్గు, క్షయ, దుర్బలవరచు వ్యాధులు మున్నగు వాటికి సుప్రసిద్ధ వైద్యులచే పూర్తిగా పరీక్షింపబడి నిర్ణయింపబడిన ఔషధము. జబ్బుపడి కోలుకొనునప్పుడును, గర్భధారణ కాలములోను, ప్రసవానంతరమును, నమ్మకముగా వాడదగిన టానిక్కు. వత్య నిబంధనలు లేవు. జాబులన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

చిల్లర ధర 24 ఔన్సుల సీసా రు 6-0-0 లు. 12 ఔన్సులు రు 3-4-0 లు, ఆంధ్రదేశములో ప్రతిపట్టణములోను చీఫ్ స్టాకిస్టులు నియమింపబడియున్నారు. వారివద్ద యీ టానిక్కు టోకు, ధరలకు లభించును. మాకు వ్రాసి వారి అడ్రెసులు తెలిసికొనండి.

మాన్యుఫాక్చరర్లు:

జాన్సను ఫార్మస్యూటికల్ వర్క్సు, అలెప్పి.

For writing Comfort

PENS SALES & SERVICE

GEM & CO.,

PEN SPECIALISTS

325-326, CHINA BAZAAR, MADRAS.

62a

మద్రాసు సెలెక్టులో

21-7-50 శుక్రవారం నుండి విడుదల

రోజూ 3 ఆటలు. మ. 3, సా. 6-15, రా. 9-30 గం. లకు.

మహాభారతమునుండి గొప్ప పౌరాణిక చిత్రము.

దుర్గాఖోటె, సాహుమోడక్, ఉషాకిశోర్, జిబిళికుంతల, కుసుంకుమారి పాండి నటించిన

మాయాబజార్

లేక

పత్రులకల్యాణం

మీ కుటుంబములో సహా చూడవలసిన చిత్రం.

గొప్పతగ్గింపు ధరలఅమ్మకము

అతి తక్కువ ధరలలో మా కాతాదారులకు సప్లయి చేయుటకుగాను ఒరిజినల్ స్విస్ లివరీ వాచీల కొత్త కలెక్షైమెంటు మాకు యిప్పుడే చేరినది. 15, 17 జాయల్ వాచీలన్నియు 5 సం.ల గ్యారంటి, మిగతావి 3 సం. లు గ్యారంటి. ప్రతివాచీతో గ్యారంటి సర్టిఫికెట్టు, అందమైన వట్టా మొరిమలు పెట్టె ఉచితంగా సప్లయి చేయబడును. వాచీలు వి. పి. పి.గా పంపబడును. ప్యాకింగు, పోస్టేజి, అమ్మకంపన్ను ఉచితము.

ఉచిత బహుమతులు:—ఒకే ప్యాకింగులో యే రెండు వాచీలకైనా ఆర్డరిస్తే 2 సెట్సులో కంప్లీటుగా ఒక అమెరికన్ ప్లాస్టిక్ టార్చిలైటు ఉచితంగా సప్లయి చేయబడును. అదేమాదిరి కిస్తే ఒకు ఒక పాకెట్ వాచి, 4 నాబ్బు ఒక ఆఫీసు టేబిలు క్లాక్ సప్లయి చేయబడును.



సెంటర్ పికండీ సైజు 10½

క్యాటలాగు నెం.		ఖరీదు రు. అ.
513	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	22/-
514	రోల్డ్‌గోల్డు స్టీల్ బాక్ ..	25/-
515	పూర్తి రోల్డ్‌గోల్డు ..	28/-
516	క్రోం స్టీల్ బాక్ 7 జాయల్సు	35/-
517	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	38/-
518	పూర్తి రోల్డ్‌గోల్డు ..	41/-
576	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	43/-
577	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	48/-
578	20 మైక్రోన్సు గోల్డు ..	58/-
579	క్రోం స్టీల్ బాక్ 17 జాయల్సు	65/-
580	రోల్డ్‌గోల్డు స్టీల్‌బ్యాక్ ..	70/-
581	20 మైక్రోన్సు గోల్డు ..	80/-

చిన్నది రౌండ్ సైజు 8¾

525	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	26/-
526	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	29/-
527	పూర్తి రోల్డ్‌గోల్డు ..	32/-
528	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	31/-
529	రోల్డ్‌గోల్డు స్టీల్ బాక్ ..	34/-
530	పూర్తి రోల్డ్‌గోల్డు ..	37/-
582	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	55/-
583	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	60/-
584	20 మైక్రోన్సు గోల్డు ..	70/-



స్త్రీల సైజు 5¼

654	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	40/-
655	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	48/-
656	పూర్తి రోల్డ్‌గోల్డు ..	40/-
657	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	45/-
658	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ ..	48/-
659	పూర్తి రోల్డ్‌గోల్డు ..	51/-
672	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ 15 జాయల్సు	68/-
674	రోల్డ్‌గోల్డు స్టీల్‌బాక్ 17 ..	70/-
676	సాలిడ్

'కొరియానుంచి అమెరికా సేనలు తరలాలి'

కొందరు బ్రిటిష్ కార్మికపక్ష సభ్యుల తీర్మానం : ఆట్లీకి ప్రాతిరూల్యం

లండన్, జూలై 19 : ఇంగ్లండులోని లేబరుపక్షసభ్యులు కొంతమంది "అమెరికా సేవలను కొరియానుంచి తరలించాలి" అనే తీర్మానం ప్రతిపాదిస్తామని పట్టుపట్టారు. ప్రధానమంత్రి ఆట్లీ ఈ తీర్మానం ఉపసంహరించుకోవలిసిందని వ్యక్తిగతంగా ఈ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అయినా వీరు తమ తీర్మానం ఉపసంహరించుకోడానికి అంగీకరించలేదు. ఈ సభ్యుల తీర్మానంలో కమ్యూనిస్టుచైనాను ఐక్యరాజ్యసమితిలో చేర్చుకోవాలనీ అగ్రరాజ్య చతుష్టయం సమావేశమై కొరియా యుద్ధాన్ని ఆపుచెయ్యాలనీ కూడా ఉన్నది. బ్రిటిషు ప్రధాని ప్రసంగం విన్న తరవాత లేబరుపక్ష ప్రముఖులు కొందరు ఈ తీర్మానానికి ప్రోద్బలం ఇవ్వడం మాని వేశారు. తీర్మాన ప్రతిపాదనలలో నుంచి తమపేరులు తీసివేయించారు. మరికొంతమంది ఈ తీర్మానాన్ని పార్లమెంటులో ప్రతిపాదించాలనీ దీనివల్ల బ్రిటిష్ ప్రభుత్వానికి ఇబ్బంది కలగజాలదనీ గట్టిగా పట్టుబడుతున్నారు.

యుద్ధాన్ని విస్తరించకుండా చెయ్యడమే తమ ఆదర్శమనీ, తాము కేవలం శాంతివాదులం కాదనీ వీరు అంటున్నారు.

సిడ్నీ సిల్వర్‌మాన్ ఈ తీర్మాన ప్రతిపాదకుల నాయకుడనీ, ఇతడే ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించాడనీ తెలుస్తున్నది.

17 గురు కన్సర్వేటివ్‌లు కలిసి వేరే ఒక సవరణ ప్రతిపాదించారు. అమెరికా ప్రభుత్వ శాఖ ప్రకటన ప్రకారం ఉత్తర కొరియా తనసేనలను 38 వ అక్షాంశరేఖ దగ్గరికి తరలించి, యుద్ధవిరామం ప్రకటించేదాకా ఏ విధమైన రాజీ ప్రతిపాదనలు అంగీకరించకూడదనీ, ప్రభుత్వం అమెరికా ప్రభుత్వ శాఖ ప్రకటనతో ఏకీభవించాలనీ ఈ సవరణలో ఉన్నది.

ఐక్యరాజ్య సమితి

సర్వసభ్య సమావేశం ఇంగ్లండులో ఏర్పాటు

లండన్, జూలై 19 : ముందు సంవత్సరం కన్నా ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం జరిగే అవకాశాలున్నాయని అంటున్నారు.

ప్రపంచ ప్రతినిధులందరు సమావేశం కావడానికి ఎడింబర్గు తగిన ప్రదేశం అవునో కాదో నిర్ణయించడానికి ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ తమ ప్రతినిధి నొకనిని ఇంగ్లండు పంపించారని తెలుస్తున్నది.

ఐక్యరాజ్య సమితి సమావేశాల డైరక్టరు కూడా యూరపును దర్శించి, ఈ విషయం పరిశీలించ గలరని తెలుస్తున్నది.

స్కాట్లండు రాజధానియైన ఎడింబర్గులో ఈ సమావేశం జరిగితే ఒక 5 వేల ప్రతినిధులకు బసలు మొదలైన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలి. స్కాట్లండు 'యూత్ కులసంఘం' కూడా ఇదితప్పక సాధ్యపడుతుందని అంటున్నది. ఎడింబర్గు పురప్రముఖులుకూడా ఈ తీర్మానానికి తమ అంగీకారం తెలియజేస్తున్నారు.

కొరియా యుద్ధ సమస్యపై అమెరికా శ్వేతపత్రం

వాషింగ్టన్, జులై 20. అమెరికా స్టేటుశాఖ కొరియాను గురించి శ్వేతపత్రం ప్రకటిస్తూ జూన్ 25 ఉదయం (దక్షిణ) కొరియారిపబ్లికుపైఉత్తరకొరియా కమ్యూనిస్టు ప్రభుత్వం చేసిన ఆకస్మికదాడి ప్రపంచశాంతికి పెద్ద దెబ్బఅన్నది.

శ్వేతపత్రం ఉపోద్ఘాతంలో అమెరికా ప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి తొడ్పాటుతో ఏర్పడి, ప్రపంచంలోని స్వతంత్ర దేశాలలో అధిక సంఖ్యాకులవి గుర్తించిన స్వతంత్ర ప్రభుత్వంచే పరిపాలించబడే దక్షిణకొరియా శాంతియుత ప్రజలపై ఈ దాడి జరిగిందన్నది.

"ఉత్తరకొరియా దాడి శాంతి భగ్నచర్య అని ఐక్యరాజ్యసమితి వెంటనే ప్రకటించింది. అమెరికా తన బాధ్యతలను గుర్తించి, ప్రపంచంలోని ఇతర స్వతంత్ర దేశాలతో బాటు దురాక్రమణదారుపై చర్యగైకొని ఐక్యరాజ్య సమితి చర్యను బలపరచింది," అని ఉపోద్ఘాతంలో ఉన్నది.

శ్వేత పత్రంలో కొరియాకు సంబంధించిన పత్రాలు నూరుకుపైగా చేర్చబడినవి. అందులో 67 పత్రాలు, కొరియాపై భద్రతామండలి తీర్మానాన్ని ఆమోదించే దేశాలనుంచి సహాయం కోరుతూ వ్రాయబడిన లేఖలు.

"ఇట్టి ప్రముఖ సంఘటనలు గురించిన నిర్దిష్ట వివరాలను సమగ్రంగా అమెరికా ప్రజలకూ, ప్రపంచ ప్రజలకూ అందచేసి ఈ ప్రభుత్వం చేసే చర్యలను గురించి వారికి సరిఅయినభావం కలిగేలాగు చేయడం స్టేటుశాఖ యొక్క విధి అయి ఉన్నది. అని ఉపోద్ఘాతం చెబుతున్నది.

కొరియా సంఘర్షణకు ముందు జరిగిన సంఘటనలను, చర్యలైకొనాలని ఐక్యరాజ్య సమితి ఆదేశించినప్పుడు అమెరికా మొదలు పడదేశాలు సాగించిన చర్యలను శ్వేతపత్రం సంగ్రహంగా వివరించింది.

"సాయుధదాడిని ప్రతిఘటించడానికి గాను అవసరమయేసహాయాన్ని కొరియా రిపబ్లికుకు" ఇవ్వాలని జూన్ 27 న భద్రతామండలి చేసిన తీర్మానంమీద సభ్యత్వంగల దేశాలిచ్చిన సహకారాన్ని శ్వేతపత్రం వివరించింది.

"రష్యా జెకోస్లావాకియా, పోలండులు మాత్రమే భద్రతామండలి తీర్మానానికి వ్యతిరేకించినవి. (యుగోస్లావియా కూడా తీర్మానానికి వ్యతిరేకించింది.) మిగిలిన దేశాలలో ఎక్కువభాగం తమ తమ శక్తినిబట్టి ప్రత్యేక సహాయం వాగ్దానం చేసినవి."

"తాయిలాండ్ ద. కొరియాకు బియ్యం వగైరా ఆహారధాన్యాలు పంపుతానన్నది. డెన్మార్కు ఔషధాలు పంపుతానన్నది. యుద్ధం సాగించేదేశాలకు యుద్ధానికి పనికి వచ్చే ముడిపదార్థాలు పంపుతానని చిలీ అన్నది. ఫిలిప్పైన్స్ కొబ్బరి, కొబ్బరినూనె, బియ్యమూ, వాక్సీన్ పంపుతానన్నది. నికరాగ్వా ఆహారమూ, ముడిపదార్థాలూ, అవసరమని తోచినప్పుడు మనుష్యులను పంపుతానన్నది." అని శ్వేతపత్రం తెలుపుతున్నది.

కొరియాలో ఆస్ట్రేలియా మనాకలూ, విమానాలూ పని చేస్తున్నవనీ, కెనడా, న్యూజీలాండు, నెదర్లాండ్స్ తమ యుద్ధనౌకలను జపాను సముద్రానికిపంపి, అమెరికనులపరం చేసినవనీ పత్రం చెబుతున్నది.

భద్రతామండలిలోని శాశ్వత సభ్యురాలయిన రష్యా వోటింగులో పాల్గొనలేదు. కనుక భద్రతామండలి నిర్ణయం క్రమబద్ధం కాదన్న రష్యా వాదనను ఖండిస్తూ, 1946 లగాయతు సభ్యులు వోటు చేయకపోవడం వీటోకింద జను కొకపోవడం ఆధారంగా ఉన్నదనీ, సభ్యులు గైగుహాజరు కావడం వోటింగులో పాల్గొనక పోవడంతో సమానమనీ శ్వేతపత్రం చెబుతున్నది.

సోషలిస్టు పార్టీనుండి బహిష్కరణకు అరుణ అసఫాలీ సంసిద్ధత

రాజీనామా ఇచ్చేది లేదని స్పష్టీకరణ

లండన్, జులై 20 : మాకు ప్రవచించిన సోషలిజంను అనుసరించుచున్నందుకు భారతి సోషలిస్టు పార్టీవారు నన్ను బహిష్కరించే యెడల అట్టి బహిష్కరణకు నేను సర్వసిద్ధముగా నున్నాను. కాని నేను రాజీనామా నివ్వను అని శ్రీమతి అరుణా అసఫాలీ నేడు లండనులో చెప్పెను.

భారత సోషలిస్టు పార్టీ కార్యదర్శి త్వమును శ్రీ అశోక్ మెహతా గారికి వప్పజెప్పుటకు పూర్వము శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు గావించినట్లు ప్రకటితమైన ఒక ఉపన్యాసముపై ఆమె వ్యాఖ్యానము గావించుచుండెను. ఆ ఉపన్యాసములో శ్రీ జయప్రకాశ్ యిట్లు చెప్పెను: "కొంతికాలము నుండి శ్రీమతి అసఫాలీ కార్యవర్గ సభలకు హాజరగుట లేదను విషయము గమనింపబడెను. ఎందుకు హాజరగుట లేదు? మీవైఖరి యేమో స్పష్ట పరచవలసినది అని యడుగగా డెమాక్రాటిక్ సోషలిజము అనగా నేమో నాకు అర్థమగుటలేదు. దానిలో నాకు విశ్వాసము లేదు అని ఆమె బదులు చెప్పెను. తరువాతి వారోపాలో శ్రీమతి అసఫాలీ కార్యకలాపముల విషయమై మాకు తెలియవచ్చెను. వారోపా ప్రజలకును, వారోపా యందలి మధ్యతరగతి సోషలిస్టులకును భారత సోషలిస్టు పార్టీ విషయమైన దభిప్రాయము కలిగించునట్లు ఆమె ప్రసంగించుట లేదని మేము అభిప్రాయపడితిమి.

శ్రీ జయప్రకాశ్ గావించియుండిన ఈ ఉపన్యాసముపై నేడు శ్రీమతి అసఫాలీ వ్యాఖ్యానించుచు ఇట్లు చెప్పెను: "భారత ప్రభుత్వం విషయమైగాని, భారత దేశమునందలి రాజకీయసంస్థల విషయమైగాని, భారత దేశ పరిస్థితుల విషయమైగాని విదేశీయులయెడల భ్యాతారహితములకు ప్రకటనలు గావించుటకు నేను అలవాటు పడియుండలేదు. వారోపియన్ సోషలిస్టుల సభలలోను సమావేశములలోను ఉపన్యసింప నేను బుద్ధిపూర్వకముగా మానితిని. మార్క్సిజమ్ విషయమై నావ్యాఖ్య డెమాక్రాటిక్ సోషలిజమ్ సిద్ధాంతములకును, ఆచరణకును విరుద్ధమైనయెడల సోషలిస్టు పార్టీతో సాంబంధమును వదలుకొనవలసివచ్చునని వేగుగా చెప్పనవసరములేదు. కాని డెమాక్రాటిక్ సోషలిజము విషయమై వారు గావించు వివరణను పరిశీలించినమీదటనే నేను తుది నిర్ణయము గావించుకొనవలసి యుండును. 1948 సంవత్సరంనందు సోషలిస్టుపార్టీలో చేరిన అస్మదాదులము డెమాక్రాటిక్ సోషలిజమును సరళమైన రీతిని, హేతుబద్ధమైనరీతిని నిర్వచించజాలకపోతిమి. డెమాక్రాటిక్ సోషలిజమును మార్క్సియన్ తిరకాసునకు సరిపుచ్చ ప్రయత్నించినప్పుడే తికమకలు కలుగును. పశ్చిమ వారోపాయందలి కుడిపక్ష సోషలిస్టు డెమాక్రాటిక్ పార్టీలు, ముఖ్యముగా బ్రిటనునందలి లేబర్ పార్టీ మార్క్సిజమును నిరాకరింపజేసుదీయగలు. డెమాక్రాటిక్ సోషలిజము మార్క్సిజము ఒకటేనని ఊహించుటవల్ల భారతదేశములో తికమకలు కలుగుచున్నవని నాకు తోచుచున్నది. పాశ్చాత్య వారోపియన్ ప్రజాప్రభుత్వపద్ధతి ఆసియాప్రజలకు ఆవగాహన గాదు. 'డెమొక్రాటిక్' సంప్రదాయం మాకులేదు. డెమొక్రసీ విషయమైనున భావములలో తేడాయుండవచ్చును. వారోపియన్ ప్రజాప్రభుత్వపద్ధతి వారోపియన్ వాతావరణంలోపుట్టి పరిణమించినది. మా దేశములో యిట్టి వాతావరణము లేదు. మేముజీవించుచున్నప్రపంచము వేరు. పాశ్చాత్యులుజీవించుచున్నప్రపంచము వేరు. ప్రజాప్రభుత్వ విషయమై బ్రిటిష్ ప్రజలభావములను భారత జనసామాన్యము అర్థముచేసుకోగలరని తలచుట విపరీతము" అని శ్రీమతి అసఫాలీ చెప్పెను.

సోవియట్ రష్యాలోనికి ప్రవేశించుటకు శ్రీమతి అసఫాలీకియింకను అనుమతిపత్రము అందలేదు. కాని అట్టి అనుమతిపత్రము లభించునని ఆమె ఆశతోనున్నది. సోవియటు రష్యాయందుల భారతసోషలిస్టుపార్టీ శాఖలవారు ఆమెకు తోడులేదని శ్రీమతి చెప్పెను. 'భారతదేశము, రష్యా, చైనా మిత్రత్వ సంధి చేసికొనుట నాకు యిష్టము. ఇట్టి సంధి జరిగినయెడల ఆసియా ప్రజలందరి బృహత్సంఘముతోను నాకు సంబంధమేర్పడును.' అని ఆమె చెప్పెను.

ఉత్తరోత్తర మీరు భారతసోషలిస్టు పార్టీనుండి రాజీనామా నివ్వరని దీని యర్థము? యని అడుగగా కాదని ఆమె చెప్పెను 'ముందు నేను నావాదమును సోషలిస్టుపార్టీకి నివేదించెదను' అని నుడివెను.

తెలంగాణాలో కమ్యూనిస్టు పరిస్థితి

పరిశీలించటానికి పత్రికారచయితల పర్యటన

సికింద్రాబాదు, జులై 20 : కమ్యూనిస్టు కల్లోలితమైన తెలంగాణా ప్రాంతాలలో కొంతమంది పత్రికారచయితలు ఆగస్టు 1 నుండీ పర్యటనచేసి, అక్కడిపరిస్థితులను పరిశీలిస్తారు.

అఖిలహైద్రాబాదు పత్రికారచయితల మహాసభికార్యవర్గం నేటఉదయం సమావేశమై పర్యటనలలో పాల్గొనేపత్రికారచయితలకు అవసరమైన ఏర్పాట్లుచేయటానికి నిశ్చయించింది. సంస్థానం బయటనుండి కూడా కొందరు పత్రికారచయితలు ఈ పర్యటనలో చేరే అవకాశమున్నది.

హైద్రాబాదుప్రభుత్వం ఇటీవల నామినేట్ చేసిన పత్రికాసలహాసంఘంనుండి ఇంక రాజీనామా చెయ్యని అ. హై. ప. ర. మహాసభ సభ్యులు రాజీనామా చెయ్యాలనికూడా కార్యవర్గం ఆదేశించింది.

మార్కాపురం తాలూకాలో కమ్యూనిస్టుల చహరా

మార్కాపురం, జులై 18: ఈ తాలూకా రయుపు చెర్లోపల్లి ప్రాజక్టు సమీపాన టార్పి లైట్లు నలుతురు అనుపడినట్లు రిపోర్టులు రాగా కర్నూలు జిల్లా కలెక్టరు పి. వి. చలపతి మొదలియార్ గారు స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు మాసిలామణి గారితో వెళ్లి విచారించి నిన్న రాత్రి తిరిగి వచ్చారు. వారిని సందర్శించగా కమ్యూనిస్టులు ఆప్రాంతముల తిరిగినట్లు; అచ్చట వారు ఆహారమును తినుకొనినట్లు కొన్ని గుర్తులు అనుపడినట్లు తెలిపారు. (స్వ. వి.)

గుడివాడ తాలూకా కమ్యూనిస్టు అరెస్టు

గుడివాడ, జులై 19 : ఈ ఉదయం స్పెషల్ డ్యూటీ సర్కిల్ ఇనస్పెక్టరు డి. బుల్లి అబ్బాయి గారు కైకలూరు తాలూకా కానుకొల్లువీధి తమ బలగంతో దాడిచేసి, చాలా కాలంనుంచి తప్పించుకుని తిరుగుచున్న కమ్యూనిస్టు నిమ్మకడ్డ రాఘవయ్యను అరెస్టు చేశారు. ఇతని వద్ద కమ్యూనిస్టు గ్రంథములు, వగైరా చాలా దొరికిన విషయం తెలిసింది. ఇతని స్వగ్రామము గుడివాడ తాలూకా కోడూరు. (స్వ. వి.)

మదనపల్లిలో కమ్యూనిస్టుల ఇళ్ల సోదా

మదనపల్లి, జులై 19: ఈ వూళ్ళోని కమ్యూనిస్టుల యిళ్ళను నిన్న పోలీసులు సోదా చూశారు. ఎవరినీ అరెస్టు చేయలేదు.

కమ్యూనిస్టు అరెస్టు

మంగళగిరి, జులై 18: జొన్నలగడ్డ శ్రీరాములు, శింశివాడ లింగమూర్తి (బోరువాశెం) షేఖుపేరు సాహెబు, దొడ్డా రామస్వామి (తుళ్లూరు) అను కమ్యూనిస్టులను తాడికొండ పోలీసువారు అరెస్టుచేసి మంగళగిరి సబ్‌జైలులో రిమాండునం దుంచారు. (స్వ.వి.)

హిందూపూర్‌కు గవర్నర్ దంపతుల ప్రయాణం

బెంగళూరు, జులై 20: మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజుగారి. ఉదకమండలంనుంచి కారులో ఈ మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. మదరాసునుంచి మహారాణి విమానంలో నేడే ఇక్కడికి వచ్చింది. వీరు నేడు రేపు మైసూరుప్రభుత్వ అతిథులు గావుండి రేపు సాయంత్రం ప్రత్యేక రైలులో హిందూపూరు వెళ్లుదురు.

కీ. శే. గమినిబాపన్న శ్రేష్టిగారు

శ్రీగమినిసంకయ్యగారుద్వితీయ పుత్రులును శ్రీ వేంకటసౌభాగ్య సప్తముఖిభక్త సమాజస్థాపకులునుఅగు శ్రీగమినిబాపన్న శ్రేష్టిగారు ఈ నెల 9 వ తేదిన కాలధర్మము నొందిరని తెల్పవిచారించు చున్నాము. శ్రీబాపన్న శ్రేష్టిగారు చిన్నతనమునుండి భగవద్భక్తులై యుండిరి. తమతండ్రి గారి పేరట భక్తసమాజమును స్థాపించి కవి. గాయక, చిత్రకారులను ఆదరించు చుండెడివారు. తమభక్తసమాజము నందు ప్రతిసంవత్సరము సప్తాహములు చేయించి పండితులను సత్కరించుచు చుండెడివారు. వీరదక్షిణ్యమునకులకు విద్య చెప్పించు చుండెడివారు. శ్రీబాపన్న శ్రేష్టిగారి మరణమువారి కళత్రమునకు, బంధుమిత్రులకు ఆశ్రితులకు తీరనివిచారము. అని తణుకునించి మంగు యెతిరాజు గారు వ్రాస్తున్నారు.

హిందూపురంలో కలరా వ్యాధి పరిస్థితి

ఆరోగ్యశాఖ డిప్టీడైరెక్టరు పరిశీలన: సలహాలు

హిందూపురం, జులై 20: ఆరోగ్యశాఖ డిప్టీ డైరెక్టరు అనంతం పిళ్లెగారు ఇచట కలరావ్యాధి పరిస్థితిని పరిశీలించుటకోసం మొన్న వచ్చారు. అనంతపురం జిల్లా హెల్తు ఆఫీసరు డాక్టరు మోహనరావుగారితోను, ఇతర ఆరోగ్యశాఖ అధికారులతోను సమావేశం జరిపి పరిస్థితులను చర్చించారు. పట్టణంలోని వివిధవాగులను, మురుగు నిలువచేయు ప్రదేశాన్ని (కంపోస్టు గ్రౌండును) తనిఖీ చేశారు. ఇచ్చట కలరా అంత ఉధృతంగా లేకపోవడంవల్ల మంచినీటి సరఫరావల్ల కలరా వ్యాప్తిచెందుతున్నట్లు లేదని, మురుగు దొడ్లలోను, మురికినీటి కాలువలలోను, పుట్టుచున్న క్రిములవల్ల ఈ రోగం వ్యాప్తిచెందుచున్నట్లు వున్నదని డిప్టీడైరెక్టరు అన్నారని తెలిసింది. అంగుళోసం అన్నిమరుగుదొడ్లలోను, నీటికాలువలలోను డి. డి. టి. వేయవలెనని, ఇనాక్యులేషన్లు ఎక్కువగా వేయవలెనని ఆయన ఆదేశించారనికూడా తెలిసింది. వారి సలహా మేరకు, హోటళ్ళను, మాంసపు దుకాణములను మాయావలెనను కమిషనరుగారి ఉత్తర్వులు ఉపసంహరించబడినవి. హోటళ్లు మామూలుప్రకారం తెరువబడినవి.

అనంతపుపిళ్లెగారు ఇచ్చటనుండి నిన్న అనంతపురం వెళ్ళారు. (స్వ. వి.)

గుంతకల్లులో కలరా

గుంతకల్లు, జులై 19: గుంతకల్లులో కలరా ఉన్నట్టు తెలిసినది. రైల్వేలిమిట్సునందేకాక మునిసిపల్ ఏరియాలోకూడా 10, 15 మంది వరకు తగిలినట్లును కొంతమంది చనిపోయినట్లును స్థానిక హెల్తు యినస్పెక్టరు ఓబులేసుగారు చెప్పారు. మునిసిపల్ సిబ్బంది, స్పెషల్ సిబ్బందితోచేరి వ్యాధి నిరోధక చర్యలు జరుపుతున్నట్లును చాలమందికి ఇనాక్యులేషన్లు వేసినట్లున్ను తెల్పారు. (స్వ. వి.)

హరిశ్చంద్రమిశ్రా నిరాహారదీక్షా విరమణ

మరి 30 మంది రిక్షావాలాలకు లైసెన్సులు

విశాఖపట్నం, జులై 21: రిక్షావాలాల సంఘాధ్యక్షుడు హరిశ్చంద్రమిశ్రా నిరాహార దీక్షను నిన్న సాయంకాలం విరమించారు. హార్బర్ అధికారులు, మిశ్రా ముందు దీక్ష విరమించాలని కోరడంవల్ల ఆయన ఆపని చేశాడు. అతర్వాత, మిశ్రాపార్టీకి చెందిన మరి 30 మంది రిక్షావాలాలకు తాత్కాలికంగా 3 మాసాల పర్యంతం లైసెన్సులు ఇవ్వడమైనట్లు తెలిసింది. (స్వ. వి.)

తనపై కేసంతాకల్పిత మేననిరజ్వీ వాదన

షాబుల్లాహత్యతో తనకూ రజాకార్ సంస్థకూ సంబంధం లేదట

హైద్రాబాదు, జులై 20. షాబుల్లాఖాన్ చనిపోయేసమయంలో "రజాకార్" అను మాటనుకేవలం ఉచ్చరించినంత మాత్రాన— ఈ కేసులోరజాకార్ సంస్థగాని దాని నాయకుని (రజ్వీ) గాని యిరికించటానికి వీలులేదని సయ్యద్ కాశింరజ్వీ నేడు షాబుల్లా హత్యకేసులో తనతరఫున వాదించుకుంటూ అన్నాడు.

తనమీదకేసు యూపత్తూకల్పింపబడినదేనని ప్రాసిక్యూషనవారు, కేసుపూర్తి అయిన్నట్లే నని చెబుతూనే, ఛార్జిపత్రమును దాఖలుచేయటానికి 6 నెలల టైముతీసుకున్నారనీ ఈ ఆలస్యమంతా తనమీదఆరోపణలను కలిపించి తయారు చేయటానికే నని రజ్వీ వాదించాడు.

"ఉ కేసును బొంబాయి పోలీసుఅధికారి నగర్వాలాఒకసారి దర్యాప్తుచేసిన తర్వాత మళ్లీరెండోసారి మరికొందరు అధికారులు దర్యాప్తుచేశారు.

అబద్ధపుసాక్ష్యాన్ని పలికించటానికే అనీన్‌ను అప్రూవర్ చేశారు. అనిరజ్వీ అన్నాడు.

ఇద్దరుప్రాసిక్యూషన్ సాక్షులసాక్ష్యంలో గలపరస్పర వైరుధ్యాలను రజ్వీఉదహరిస్తుండగా కోర్టువారు లేచారు.

హైద్రాబాద్ సంస్థాన సరిహద్దులలో మద్యనిషేధం అమలు

మద్రాస్ బొంబైరాష్ట్రాలతోసహకారం: బూర్గుల రామకృష్ణరావుగారి ప్రకటన

హైద్రాబాదు, జులై 20 : మద్రాసు, బొంబాయిరాష్ట్రాల ప్రభుత్వాలు అమలుచేస్తున్న మద్యపాననిషేధమునకు తోడ్పడటానికై హైదరాబాదు ప్రభుత్వం సంస్థాన సరిహద్దుప్రాంతాలలో మద్యనిషేధమును ప్రవేశపెట్టడానికి, సారా, సల్లమందు, గంజాయిలపై రేషనింగు విధించటానికి నిశ్చయించిందని హైదరాబాదు రిపిన్యూమంత్రి బి. రామకృష్ణరావుగారు నేడిక్కడ ప్రకటించారు.

చిత్రములకెల్ల ఉత్తమ చిత్రము
ఏవిఎం. ప్రొడక్షన్సు వారి
జీవితం
ఆంధ్ర దేశములో
అద్వితీయముగా నడుచుచున్నది
AVM ప్రొడక్షన్సు

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము
ప్రథమ, ద్వితీయ సంపుటములు

ప్రథమసంపుటమునందు డిమ్మీ 8-వ ఆకృతియందు ౬౦౦ పుటలు గలవు. ఇందు 'అ' నుండి "అధ్వర్య" వరకును గలవిషయము గలదు. త్రివర్ణపటములు ౮, ఇతర పటములు ౧౨౫, వివిధ విషయములు ౪౦౦ కలవు.

రెండవ సంపుటమునందు డిమ్మీ 8-వ ఆకృతియందు ౬౦౦ లకు మించిన పుటలు కలవు. "అధ్" మొదలుకొని "అశ్విని"వరకు గలవిషయము గలదు. త్రివర్ణపటములు ౧౦. వానిలో ౨ అమరావతీ స్తూపమునకును, ౨ అనాహతమునకును చెందినవి కూడ, ౬ దేశచిత్రపటములును గలవు. ఇనిగాక మరి ౫ సాదాదేశపటములు కలవు. ప్రాచీనాంధ్రుల కళాసంపదను వ్యక్తముచేయు అమరావతీస్తూపమును గురించిన గొప్ప వ్యాసమునందు అమరావతీశిల్పమునకు సంబంధించిన హాఫ్‌టోన్ బొమ్మలు రమారమి ౧౦౦ ను, వేషభూషాదుల వెల్లడించు బొమ్మలు ౫౦ వఱకును గలవు. మరియు అభినయ మను వ్యాసమున భరతశాస్త్రమునందలి వేఱు వేఱు హస్తములను సూచించు బొమ్మలు ౫౭ ను, 'అనాహతము' నందు పట్టుకొనుట చిత్రములును గలవు. ఇట్లు ఆ యా వ్యాసములకు చెందిన చిత్రములును మొత్తము మీద ౨౫౦ పైగా నున్నవి. వివిధ విషయముల సంఖ్య ౪౦౦ వరకు నుండును. సంపుటము చక్కని స్వదేశి చర్మముతోడను, బంగారు రేఖలతోడను సంపుటీకృతము. ప్రతి సంపుటమున ౬౦౦ పుటలుండును.

ప్రతి సంపుటము వెల రూ. ౧౦.

పోస్టు ఖర్చులు : రూ. ౧-౮-౦.

రైలు ద్వారా దగ్గర చోట్లకు ఖర్చులు అ. ౧౨.

మేనేజరు,
ఆంధ్ర విజ్ఞాన సర్వస్వ కార్యాలయము,
నెం. 7, తంబు శెట్టి వీధి, మదరాసు 1.

నిన్న మొదలు!
శ్రీ సరస్వతీ - విజయవాడ
ఆర్. కె. ఫిలిమ్సువారి
1950 లో మిక్కుటమైన ధనమార్జించిన చిత్రము :
★ "బర్సాత్" ★
24-7-50 మొదలు 2-వ వారము

ప్రభాత్	... బళ్లారి	రౌనక్	... కడప
చాంద్	... కర్నూలు	రఘువీర్	... అనంతపురం
వసంత్	... ఆదోని	ప్రిన్స్	... హనుమకొండ

28-7-50 ప్రారంభము

అశోక్ మహల్	... రాజమండ్రి	సరస్వతి	... గుంటూరు
పాండురంగా	... ఏలూరు		
సత్యనారాయణ	... తెనాలి	మిసర్వా	... విజయనగరం

29-వ వారం - దిల్షాద్ - హైదరాబాద్.
13-వ వారం - సరస్వతి - మదరాసు.
3-వ వారం - వినాయక్ - నెల్లూరు.

చర్మ వ్యాధుల నివారణకు శీఘ్ర చికిత్స
Cuticura OINTMENT
విషనివారకమైన క్యూటికూర ఆయింటుమెంటు (Cuticura Ointment) చర్మ ఆరోగ్యమును శీఘ్రముగా చేకూర్చి చిల్లర చర్మవ్యాధులను పోగొట్టును. చర్మమును పరిశుభ్రముగా నుంచును.
కోతలకు దెబ్బలకు కురుపులకు
క్యూటికూర ఆయింట్‌మెంటు
CUTICURA OINTMENT

క్రొత్త తెలుగు రికార్డులు!

శ్రీమతి ఏ.వి.సరస్వతి
శ్రీ కె. గురునాథ రావు
హోస్కం
N.28675
హాయించో సాయిబూ
శ్రీ కె. గురునాథ రావు
సైకిలు పాట
శ్రీమతి ఏ.వి.సరస్వతి
N.28678
ఆంధ్రా ట్రేడు మార్కు
కల్ల బొల్లి మాటలు

శ్రీ యం. సౌమిత్రి
N. 28676 తెలుమబ్బులలో ఏలా నా జీవితము (ఆనంద సాగరం)

శ్రీ పి. నూరిబాబు
N. 28677 నేతాజి సుభాసుబోసు 2 భాగములు (పద్యం)
"హిస్ మాస్టర్స్ వాయిస్"

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.